
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
3



విశాఖపట్నం
జిల్లా వార్తలు
ఆదివారం 14 జూలై 2024

రక్తమోడిన రహదారి

పారిశ్రామిక ప్రాంతంలో రెండు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

- పాత గాజువాకలో తల్లీకూతుళ్లు, అగనంపూడిలో వివాహిత...



పార్వతి (ఫైల్)



సత్యవతి (ఫైల్)



సరకాన రేవతి (ఫైల్)

గాజువాక, జూలై 13: పారిశ్రామిక ప్రాంతంలో శనివారం వేర్వేరుచోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మహిళలు మృతిచెందారు. ఇందులో ఇద్దరు తల్లీకూతుళ్లు. ఆయా సంఘటనలకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

అగనంపూడి సమీపంలోని శనివాడలో స్టీల్‌ప్లాంటు కాంట్రాక్టు కార్మికుడు జాజుల సూరిబాబు.. భార్య పార్వతి (55) నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె సత్యవతి (26), అల్లుడు అప్పలరాజు, మనవడు పార్థు పక్క వీధిలో ఉంటున్నారు. శనివారం ఉదయం సూరిబాబు, పార్వతి, అప్పలరాజు, సత్యవతి, పార్థు రెండు ద్విచక్ర వాహనాలపై వేపగుంట వద్దనున్న శంకర్ ఫౌండేషన్‌కు వెళ్లారు. అయితే అప్పలరాజుకు ఫోన్ రావడంతో తనకు పని ఉందని, జాగ్రత్తగా ఇంటికి వెళ్లాల్సిందిగా చెప్పి వెళ్లిపోయారు. ఆస్పత్రి నుంచి సాయంత్రం జాజుల సూరిబాబు, పార్వతి (55), వారి కుమార్తె సత్యవతి (26), మనవడు పార్థు ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి బయలుదేరారు. పాత గాజువాక కూడలి సమీపంలోకి వచ్చేసరికి వీరి వాహనాన్ని వెనుక నుంచి ఓ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో పార్వతి, సత్యవతి లారీచక్రాల కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందారు. సూరిబాబు, పార్థులు మరోవైపు పడిపోవడంతో వారికి స్వల్ప గాయాలయ్యాయి. తన కళ్లెదుటే భార్య, కుమార్తె కానరాని లోకాలకు తరలిపోవడంతో సూరిబాబు భోరున విలపిస్తూ సొమ్మసిల్లి పడిపోయారు. ప్రమాద సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. తల్లీకూతుళ్ల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అగనంపూడిలో వివాహిత

కూర్మన్నపాలెం : అగనంపూడి వద్ద జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఓ వివాహిత మృతిచెందింది. దువ్వాడ సీఐ ఎర్రంనాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా చోడవరం మండలం గోవాడకు చెందిన సరకాన రేవతి భర్త సతీశ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై గాజువాక సమీపంలోని మిందిలో గల పుట్టింటికి వస్తోంది. అగనంపూడి జంక్షన్ వద్దకు వచ్చేసరికి వీరి బైకును వెనుక నుంచి ఓ లారీ అతి వేగంతో ఢీకొంది. దీంతో బైక్ వెనుక కూర్చున్న రేవతి కింద పడిపోగా ఆమె చేతి మీదుగా లారీ ముందుకుపోయింది. ఈ ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందింది. కళ్లెదుటే భార్య మృతిచెందడంతో సతీశ్ భోరుమన్నారు. సమాచారం అందుకున్న ... మిగతా 4వ పేజీలో

వామనావతారంలో జగన్నాథుడు



టౌన్ కొత్త రోడ్డు టర్నర్ చౌల్ట్రీ వద్ద జరుగుతున్న జగన్నాథ రథోత్సవాల్లో భాగంగా స్వామివారు శనివారం వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుభద్ర, బలభద్ర, జగన్నాథ స్వామికి వేద పండితులు, అర్చనలు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం 7 నుంచి రాత్రి 10 వరకు రద్దీ కొనసాగింది. - పూర్ణామార్కెట్

కమిషనరేట్‌కు కొత్త డీసీపీలు

- డీసీపీ-1గా అజిత వేజెండ్ల
- డీసీపీ-2గా తుహిన్ సిన్హా



అజిత వేజెండ్ల, డీసీపీ-1



తుహిన్ సిన్హాడీసీపీ-2

విశాఖపట్నం, జూలై 13 (ఆంధ్రజ్యోతి): నగర పోలీస్ కమిషనరేట్‌కు ఇద్దరు కొత్త డీసీపీలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. కొంతకాలంగా ఖాళీగా ఉన్న డీసీపీ-1 పోస్టులో పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న అజిత వేజెండ్లను నియమించింది. డీసీపీ-2గా పనిచేస్తున్న ఎం.సత్తిబాబు స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న తుహిన్‌సిన్హాను నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా 37 మంది ఐపీఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం శనివారం బదిలీచేసింది. వీరిలో తొమ్మిది మందికి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. డీసీపీ-1గా నియమితులైన అజిత వేజెండ్ల 2015 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. గతంలో ఆమె విశాఖపట్నం జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌బ్యూరో (సెబ్) అదనపు ఎస్పీగా పనిచేశారు. డీసీపీ-2గా నియమితులైన తుహిన్ సిన్హా 2017 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీగా పనిచేస్తున్నారు.

ఖజానా కార్యాలయం ప్రక్షాళన

- ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ఉద్యోగుల సీట్లు మార్పు
- చాలాకాలంగా విశాఖలో తిష్ఠ వేసిన వారిని అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు పంపాలని నిర్ణయం
- ఒక అధికారిపై చర్యలకు రంగం సిద్ధం?
- ఇటీవలే రాష్ట్ర డైరెక్టర్ విచారణ
- అయినా చేతివాటం చూపుతున్న కొందరు సిబ్బంది




విశాఖపట్నం, జూలై 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఖజానా కార్యాలయంలో ప్రక్షాళన మొదలైంది. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి బిల్లుల చెల్లింపులో అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులను ప్రస్తుతం సీటు మార్చారు. ఆరోగ్య శాఖ బిల్లులు, జీతాలు మంజూరు బాధ్యతను ఇతర శాఖల బిల్లులు పర్యవేక్షిస్తున్న ఎస్టీవో, సీనియర్ అకౌంటెంట్, జూనియర్ అకౌంటెంట్‌లకు అప్పగించారు.

జిల్లా ఖజానా కార్యాలయంపై ఫిర్యాదులు రావడంతో ఖజానా శాఖ రాష్ట్ర డైరెక్టర్ మోహన్‌రావు విచారణ జరిపారు. ఈ సందర్భంగా పలు శాఖలకు చెందిన డ్రాయింగ్ అండ్ డిస్‌బర్స్‌మెంట్ అధికారులతో మాట్లాడారు. ప్రధానంగా వైద్య ఆరోగ్య శాఖ బిల్లులు మంజూరులో పర్సంటేజీల కోసం ఒత్తిడి తీసుకువస్తున్నట్టు పలువురు డీడీవోలు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో కిందిస్థాయి ఉద్యోగులతోపాటు ఒక అధికారి ప్రమేయం ఉందని రాష్ట్ర డైరెక్టర్ దృష్టికి వెళ్లినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో కార్యాలయంలో మొత్తం సిబ్బందిని మార్పు చేయాలని భావించిన ఉన్నతాధికారులు దశల వారీగా ఒక్కొక్కరి సీటు మార్చాలని నిర్ణయించారు. తొలుత వైద్య ఆరోగ్యశాఖ బిల్లులు పర్యవేక్షించే సిబ్బందిలో ముగ్గురిని వేరే సీట్లకు మార్చుతూ వారి బాధ్యతలను మరో ముగ్గురికి అప్పగించారు. మిగిలిన సిబ్బందిలో చాలాకాలంగా విశాఖలోనే తిష్ఠ వేసిన వారిని అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రాలతోపాటు సబ్ ట్రెజరీలకు ... మిగతా 4వ పేజీలో

వీఎంఆర్‌డీఏ అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం

మాస్టర్‌ప్లాన్ మార్పు

- నాలుగేళ్ల క్రితం ఇష్టానుసారంగా ప్లాన్ రూపొందించిన నాటి అధికారులు
- వైసీపీ నేతలకు అనుగుణంగా నిర్ణయాలు
- ప్రజల నుంచి అభ్యంతరాలు వచ్చినా పరిగణనలోకి తీసుకోకపోవడంపై అప్పట్లోనే విమర్శలు
- రెండు రోజుల క్రితం నగరానికి వచ్చినప్పుడు సీఎం సమీక్ష
- లోపాలు గుర్తించి సవరించాలని సూచన





(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) రూపొందించి, అమలు చేస్తున్న మాస్టర్ ప్లాన్-2041పై కొత్త ప్రభుత్వం దృష్టిసారించింది. వైసీపీ నేతలు వారికి అనుకూలంగా మార్చుకున్న మాస్టర్ ప్లాన్ రహదారులను గుర్తించి, సరిచేయాలని నిర్ణయించింది. మొదట ప్రతిపాదించిన మార్గాలు, ఆ తరువాత ఒత్తిళ్లతో మార్చిన రహదారుల వివరాల జాబితా రూపొందించాలని సీఎం చంద్రబాబునాయుడు రెండు రోజుల క్రితం విశాఖపట్నం వచ్చినప్పుడు విమానాశ్రయంలో వీఎంఆర్‌డీఏ అధికారులను ఆదేశించారు. త్వరలో జరిగే సమీక్షకు ఆ వివరాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలో గతంలో వీఎంఆర్‌డీఏ అధికారులు అడ్డదిడ్డంగా మారిన మాస్టర్ ప్లాన్‌లో లోపాలను గుర్తించే పనిలో పడ్డారు.

విజయనగరం నుంచి పాయకరావుపేట వరకు ప్రభుత్వ, ప్రైవేటు భూముల వినియోగం, వివిధ ప్రాంతాల్లో మౌలిక వసతులు, రైలు, రోడ్ నెట్‌వర్క్, రహదారుల విస్తరణ, నీటి వనరుల పరిరక్షణ, సద్వినియోగం తదితర అంశాలను స్పష్టం చేస్తూ వీఎంఆర్‌డీఏ నాలుగేళ్ల క్రితం 2021-2041 పేరుతో మాస్టర్ ప్లాన్ రూపొందించింది. ఇది ఇరవై ఏళ్ల అమలులో ఉంటుంది. ఆ మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా ఆయా జిల్లాల్లో పరిశ్రమలు, గృహ నిర్మాణాలకు అనుమతులు ఇస్తారు. రహదారులు నిర్మిస్తారు. ఎవరి భూములకైనా మాస్టర్ ప్లాన్ ప్రకారమే అనుమతులు ఇవాల్సి ఉంటుంది. దానిని ఉల్లంఘించడానికి వీల్లేదు. ఇంత కీలకమైన మాస్టర్ ప్లాన్ కావడంతో అప్పుడు అధికారంలో వైసీపీ నాయకులు దానిని వారికి అనుకూలంగా మలచుకున్నారు. విశాఖపట్నం, భీమునిపట్నం, భోగాపురం, విజయనగరం, అనకాపల్లి, అచ్యుతాపురం తదితర ప్రాంతాల్లో వందలాది ఎకరాలు కొనుగోలు చేసిన వైసీపీ నేతలు వాటికి భవిష్యత్తులో మేలు జరిగేలా మాస్టర్ ప్లాన్‌ను మార్చుకున్నారు. ఈ క్రమంలో పక్క వారి భూముల్లోకి రహదారులను మళ్లించి వారికి నష్టం కలిగించారు. ముఖ్యంగా విశాఖపట్నం నుంచి భీమిలి మీదుగా భోగాపురం వరకూ ప్రతిపాదించిన బీచ్ కారిడార్‌ను భీమిలి పట్టణానికి ముందు నేరెళ్లవలస వద్ద అష్టవంకరలు తిప్పి దొరతోట మీదుగా మళ్లించి మూలకుద్దు వద్ద మళ్లీ బీచ్‌రోడ్డులో కలిపారు. ఈ మార్గంలో వైసీపీ నాయకుల భూములే అధికంగా ఉన్నాయి. వైసీపీలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే నాయకులు పెద్ద సంఖ్యలో ఉండడం, వారంతా ఆయా ప్రాంతాల్లో వందలాది ఎకరాలు కొనడంతో వారికి అనుకూలంగా మార్చేశారు. పేరుకు బీచ్ కారిడార్ అయినా...బీచ్‌తో నిమిత్తం లేకుండానే వారి భూముల పక్కనుంచి ఈ మార్గం రూపొందించారు. దీనిపై అనేక అభ్యంతరాలు వ్యక్తమైనా అప్పటి వీఎంఆర్‌డీఏ కమిషనర్ కోటేశ్వరరావు పట్టించుకోలేదు. వైసీపీ పెద్దలు చెప్పినట్టుగానే అన్ని పనులు చేశారు.

విశాఖపట్నం సిటీ విషయానికి వస్తే సిరిపురం జంక్షన్ నుంచి సంపత్ వినాయకుడి ఆలయం మీదుగా ఆశీల్‌మెట్ట జంక్షన్ వరకు, వాల్తేరు క్లబ్ నుంచి నేవీ హౌస్ మీదుగా పందిమెట్ట వెళ్లే రహదారులను అప్పటి వైసీపీ ఎంపీ చెప్పినట్టుగా మార్చేశారు. విశాఖ నగరంలో 200 అడుగుల వెడల్పున రహదారులు విస్తరించడం అసాధ్యం అయినప్పటికీ ఆ విధంగానే మాస్టర్ ప్లాన్ తయారుచేశారు. సర్క్యూట్ హౌస్ ముందు నుంచి నేవీ హౌస్ మీదుగా ... మిగతా 4వ పేజీలో

గ్రేటర్‌లో కలకలం

- బదిలీ ఉత్తర్వులు వచ్చిన తర్వాత కీలక ఫైళ్లపై కమిషనర్ సంతకం చేశారని ప్రచారం
- కాంట్రాక్టర్లకు రూ.18 కోట్లు మేర బిల్లులు మంజూరు
- ఆ విషయాన్ని దాచిపెట్టిన అకౌంట్స్, ఆడిట్ అధికారులు
- ఇలాంటివి ఇంకెన్ని ఉన్నాయోనని అనుమానాలు
- వైసీపీ నేతల ప్రాజెక్టులకు అడ్డగోలుగా సహకరించారంటూ ఇప్పటికే ఆరోపణలు



సాయికాంత్‌వర్మ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

జీవీఎంసీ కమిషనర్‌గా పనిచేస్తూ ఇటీవల బదిలీ అయిన సీఎం సాయికాంత్‌వర్మ తీసుకున్న పలు నిర్ణయాలపై వివాదం రేగుతోంది. బదిలీ ఉత్తర్వులు జారీ అయిన తర్వాత ఆయన అనేక కీలక ఫైళ్లపై సంతకాలు చేశారనే ప్రచారం సాగుతోంది. అందులో భాగంగానే ప్రజారోగ్య విభాగంలోని కాంట్రాక్టర్లకు రూ.ఆరు కోట్లు, ఇంజనీరింగ్ విభాగంలోని కాంట్రాక్టర్లకు రూ.12 కోట్లు చెల్లించారని కొందరు అధికారులే పేర్కొంటున్నారు.

జీవీఎంసీ కమిషనర్‌గా గత ఏడాది ఏప్రిల్‌లో బాధ్యతలు చేపట్టిన సాయికాంత్‌వర్మను ప్రభుత్వం ఈనెల తొమ్మిదిన టిడ్కో ఎండీగా బదిలీ చేసింది. కమిషనర్‌గా ఇంకా కొంతకాలం తనను కొనసాగిస్తారనే నమ్మకంతో ఉన్న సాయికాంత్ వర్మకు ఈ పరిణామం షాక్‌కు గురిచేసింది. దీంతో తన వద్ద పెండింగ్‌లో ఉన్న కొన్ని ముఖ్యమైన ఫైళ్లపై నిర్ణయం తీసుకున్నట్టు జీవీఎంసీలో పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. అందులో ప్రధానంగా కాంట్రాక్టర్లకు రూ.18 కోట్లు బిల్లులు చెల్లింపు అంశం గత మూడు వారాలుగా ఆయన వద్ద పెండింగ్‌లో ఉండిపోయింది. జీవీఎంసీ ఖాతాలో ఉన్న నిధులు ఏదైనా అత్యవసర పనులకు, రోజువారీ ఖర్చులకు అవసరమవుతాయనే భావనతో బిల్లుల చెల్లింపును పెండింగ్‌లో ఉంచారు. కానీ బదిలీ అయిన రోజు ఏం జరిగిందోగానీ, పెండింగ్‌లో ఉన్న రూ.18 కోట్లు బిల్లులు చెల్లింపునకు ఆమోదం తెలిపారు. వీటిలో రూ.ఆరు కోట్లు ప్రజారోగ్య విభాగానికి సంబంధించిన పనులవి కాగా, మిగిలిని రూ.12 కోట్లు ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన పనులు. అయితే బిల్లులు చెల్లింపు అంశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు చెప్పొద్దంటూ ఆడిట్, అకౌంట్స్ విభాగం అధికారులతోపాటు కాంట్రాక్టర్లకు కూడా సాయికాంత్‌వర్మ షరతు విధించినట్టు తెలిసింది. దీంతో బిల్లులు చెల్లింపు విషయం బయటపడడంతో ఆడిట్ విభాగం ఉన్నతాధికారి వద్ద ప్రస్తావించగా, అబ్బే అలాంటిదేమీ లేదని, మూడు వారాల కిందటే కమిషనర్ బిల్లులు చెల్లించేశారంటూ చెప్పే ప్రయత్నం చేశారు. మూడు వారాల కిందట బిల్లులు కాంట్రాక్టర్ల ఖాతాలో చేరితే వారంతా గురు, శుక్రవారాల్లో ఎందుకు బ్యాంకు నుంచి విత్‌డ్రా చేశారంటూ జీవీఎంసీలోని ఇతర అధికారులు ప్రశ్నించడంతో ఆడిట్ అధికారి మౌనం వహించాల్సి వచ్చింది. ఇలాంటివి మరికొన్ని ఫైళ్లపై కూడా సంతకాలు చేసినట్టు అధికారులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఇదిలావుండగా కమిషనర్‌గా సాయికాంత్‌వర్మ పనిచేసినంతకాలం వైసీపీకి ... మిగతా 4వ పేజీలో

ఏయూలో అక్రమాలపై

విచారణకు మీనమేషాలు



- రెండు వారాల క్రితం వీసీ ప్రసాదరెడ్డి రాజీనామా
- ఆయన హయాంలో అనేక అవకతవకలు, అడ్డగోలు నియామకాలు జరిగాయని ఆరోపణలు
- ఇప్పటివరకూ ఆ దిశగా దృష్టిపెట్టని పాలకులు
- ఇన్‌చార్జి వీసీ నియామకంలోనూ జాప్యం
- లక్ష్మీపార్వతికి ప్రొఫెసర్‌షిప్‌పై స్పందించని ఇన్‌చార్జి రిజిస్ట్రార్
- మరోవైపు ప్రొఫెసర్ బాధ్యతలకు దూరంగా ప్రసాదరెడ్డి
- వర్సిటీకి హాజరుకాని వైనం



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని కొత్త ప్రభుత్వం ప్రక్షాళన చేస్తుందని భావిస్తున్న వారికి నిరాశే మిగులుతోంది. వైస్ ఛాన్సలర్‌గా ప్రసాదరెడ్డి చేసిన అరాచకాలపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటారని అంతా అనుకున్నారు. కానీ, ప్రభుత్వం ఆ దిశగా ఇప్పటివరకూ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యపరుస్తోంది. పైగా ప్రసాదరెడ్డి వెళ్లేముందు తనకు అనుకూలంగా ఉండే వ్యక్తికే ఇన్‌చార్జి రిజిస్ట్రార్ పదవి కట్టబెట్టారు. ఆయన ఏ విషయంపైనా నోరుమెదపడం లేదు.

ప్రసాదరెడ్డి రాజీనామా చేసి రెండు వారాలు అవుతున్నా ఇప్పటివరకూ ఇన్‌చార్జి వీసీని నియమించలేదు. మరోవైపు ప్రసాదరెడ్డి రాజీనామా ఇంకా ఆమోదం పొందలేదని ప్రచారం జరుగుతోంది. అందుకే ఆయన యూనివర్సిటీకి రావడం లేదని అంటున్నారు. వాస్తవానికి వీసీ పదవికి రాజీనామా చేసిన తరువాత ఆయన కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్‌గా విధులకు హాజరుకావాలి. కానీ జూలై నెలలో ఆయన ఇప్పటివరకూ ఒక్కరోజు కూడా విధులకు రాలేదు. రిజిస్టర్‌లో మిగిలిన ప్రొఫెసర్లు అంతా సంతకాలు చేస్తున్నా ఆయన పేరున్నచోట ఖాళీయే ఉంది.

యూనివర్సిటీలోని టీడీఆర్ (ట్రాన్స్-డిసిప్లినరీ రీసెర్చ్) హబ్‌లో వైసీపీ నాయకురాలు లక్ష్మీపార్వతికి ప్రొఫెసర్‌షిప్ ఇచ్చారు. ఇది జరిగి మూడేళ్లయింది. ఆమెకు పది మంది పరిశోధకులను అప్పగించారు. ఆమెకు టీచింగ్ అనుభవం లేదని, ఇతర అర్హతలు ఏమీ ... మిగతా 4వ పేజీలో

నగర పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌తోపాటు అదే ఆవరణలో ఉన్న ఏసీపీ కార్యాలయానికి...

విశాఖపట్నం, జూలై 13 (ఆంధ్రజ్యోతి): నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి శనివారం ఆకస్మికంగా పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌తోపాటు నార్త్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రాత్రి తొమ్మిది గంటల సమయంలో పోలీస్ స్టేషన్ ఆవరణలోకి ప్రవేశించిన సీపీ గేట్లు మూసివేయించారు. పోలీస్ స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించిన ఆయన తర్వాత అదే భవనంపైన ఉన్న ఏసీపీ కార్యాలయానికి వెళ్లారు. ఆ సమయంలో ఒక మహిళతోపాటు మరో ఇద్దరు అక్కడ ఉండడంతో సీపీ వారిని 'ఏ పని మీద వచ్చారని' ప్రశ్నించినట్టు తెలిసింది. అందుకు ఆమె తాము మధురవాడలో ఉంటున్నామని, తన కుమారుడు ఆరు నెలల కిందట ఉద్యోగం నిమిత్తం చెన్నై వెళ్లాడని, అంతకుముందు ఒక యువతితో స్నేహం ఏర్పడడంతో కొంత డబ్బు అప్పుగా ఇస్తే, ఆమె ఫోన్‌పే ద్వారా కొంత తిరిగి చెల్లించిందని, మరికొంత బాకీ ఉండిపోవడంతో ఆ డబ్బు కోసం అడిగితే... తన కుమారుడే బాకీ అంటూ ఫిర్యాదు చేసిందని మహిళ వివరించినట్టు సమాచారం. ఈ విషయమై తన కుమారుడిని నెల రోజుల కిందట పోలీసులు నగరానికి పిలిపించి డబ్బులు తానే ఇవ్వాలని లెటర్ రాయించుకున్నారని సీపీకి ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. దీనిపై సీపీ విచారణ చేసినట్టు సమాచారం.



పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చి

గంజాయి నియంత్రణపై దృష్టి

స్టేషన్ సందర్శన అనంతరం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ పి.ఎం.పాలెం స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సహా అనేక సమస్యలు ఉన్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఫిర్యాదు చేయడానికి వచ్చిన ప్రజలను ఎక్కువసేపు ఉంచకుండా వెంటనే పంపించాలని సిబ్బందికి సూచించినట్టు తెలిపారు. గంజాయి నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నామని తెలిపారు. గంజాయి నిర్మూలన చర్యల్లో భాగంగా మాడుగుల వంటి ప్రాంతాల్లో కూడా తాను పర్యటిస్తున్నట్టు తెలిపారు. నగరంలో చాలాచోట్ల సీసీ కెమెరాలు పనిచేయడం లేదని, వాటిని ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్‌లకు విజ్ఞప్తి చేశామన్నారు.

టెట్‌కు ఉచిత శిక్షణ

అక్కయ్యపాలెం, జూలై 13: త్వరలో నిర్వహించనున్న మెగా డీఎస్సీలో అర్హత పరీక్ష టెట్‌కు హాజరయ్యే బ్రాహ్మణ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్టు వైజాగ్ బ్రాహ్మిణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కావూరు చరణ్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు పదో తరగతి టీసీ, బీఈడీ, డీఈడీ ఆధార్, జిరాక్స్ ధ్రువపత్రాలను సమర్పించాలని కోరారు. వివరాలకు ఫోన్: 99625 99790, 92466 25822 సంప్రదించాలని కోరారు.





వన్‌టౌన్‌లో అంధకారం

» వాచ్‌హౌస్ నుంచి పాతపోస్టాఫీసు వరకు వెలగని వీధి లైట్లు.. పట్టించుకోని జోన్ 4 అధికారులు

జగదాంబ కూడలి, జూలై 13: వన్‌టౌన్‌లోని వాచ్ హౌస్ మెయిన్ రోడ్డు నుంచి పాతపోస్టాఫీసు వరకు వీధి లైట్లు వెలగడం లేదు. సాయంత్రం వేళలో షాపుల వద్ద నుంచి వచ్చే వెలుగుతో ఇబ్బందులు తలెత్తడంలేదు. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత మెయిన్ రోడ్డులో దుకాణాలు మూసివేసిన తర్వాత ఈ ప్రాంతమంతా అంధకారం అలుముకుంటోంది. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత టర్నర్ చౌల్ట్రీ ప్రాంగణం, శివాలయం వద్ద, పెట్రోలు బంకు వద్ద వెలుగులు తప్ప ఎక్కడా వీధి లైట్లు వెలిగే పరిస్థితి కానరావడంలేదు. గత రెండు మూడు రోజులు ఇదే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు వాపోతున్నారు. జోనల్ అధికారులు సమస్య పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. వీధిలైట్లు వెలగపోవడంతో దొంగతనాలకు ఆస్కారముందన్న భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ విద్యుత్ విభాగం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే, వీధి దీపాల నిర్వహణ కాంట్రాక్టర్లు ఇటువైపు కన్నెత్తి చూడడంలేదని చెబుతున్నారు. మరోవైపుకుమ్మరవీధి పరిసరాల్లో ఉదయంవేళల్లోనూ వీధిలైట్లు వెలుగుతున్నాయన్నాయి. నిర్వహణ సక్రమంగా లేక ఇలా పగటి పూట విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. జీవీఎంసీ అధికారులు సమస్య పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.


దసపల్లా శివాలయం మెయిన్ రోడ్డులో చీకటి

రక్తమోడిన రహదారి

... 3వ పేజీ తరువాయి

దువ్వాడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రేవతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రేవతి, సతీశ్‌లకు నాలుగేళ్ల క్రితం వివాహం కాగా, ఇద్దరు కుమారులు (భవ్యేశ్, నేహల్‌కుమార్) ఉన్నారు. సతీశ్ ఫార్మాసిటీలోని లారస్ ల్యాబ్‌లో కెమిస్టుగా పనిచేస్తున్నారు.

మాస్టర్ ప్లాన్ మార్పు

... 3వ పేజీ తరువాయి

పందిమెట్ట వరకు ఉన్న రహదారి విషయంలో చాలా తప్పులు చేశారు. అక్కడ దసపల్లా భూములు ఉన్నాయి. అవి అధికార పార్టీ పెద్దల చేతికి వస్తాయని ముందుచూపుతో అక్కడ నిర్మించబోయే బహుళ అంతస్థుల భవనాలకు అనుకూలంగా ఉండేలా 100 అడుగుల రహదారిని ప్రతిపాదించారు. ప్రస్తుతం అక్కడ 40 అడుగుల రహదారి ఉంది. డ్రాఫ్ట్‌లో 80 అడుగులు చూపించి, మాస్టర్‌ప్లాన్‌లో 100 అడుగులుగా పేర్కొన్నారు. దీనికి అవసరమైన భూమిని కూడా ఓ రాజు గారి బంగ్లాకు నష్టం జరగకుండా రెండో వైపు సేకరించాలని నిర్ణయించారు. సిరిపురం జంక్షన్ సమీపాన నాటి వైసీపీ ఎంపీ నిర్మిస్తున్న భారీ అపార్టుమెంట్ కోసం ఆ మార్గాన్ని అక్కడ మాత్రమే 200 అడుగులు చూపించి, ఆ తరువాత 100 అడుగులకు కుదించేశారు. ఆ ప్రకారం ఆయన భవనం నిర్మించక ముందే రహదారి కోసం తన భూమి పోయిందని రూ.68 కోట్ల విలువైన టీడీఆర్ తీసుకున్నారు. సాగర్‌నగర్‌లో ఓ స్టార్ హోటల్ విషయంలోను ఈ విధంగానే మాస్టర్ ప్లాన్ రహదారిని అటు వైపు కాకుండా ఇటువైపు విస్తరించాలని నిర్ణయించారు. ఇలా ఎక్కడికక్కడ వారికి అనుకూలంగా మార్పులు చేసుకుంటూ పోయారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఆ మాస్టర్ ప్లాన్‌ను ఖరారు చేసి అమలు చేస్తున్నారు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం జరిగిన తప్పులను సరిదిద్ది, నష్టపోయిన వారికి మేలు చేయాలని యోచిస్తోంది.

గ్రేటర్‌లో కలకలం

... 3వ పేజీ తరువాయి

అనుకూలంగా వ్యవహరించారంటూ జీవీఎంసీ అధికారులు ఇప్పుడు బయటపడుతున్నారు. ఐఏఎస్ అధికారిగా హుందాతనాన్ని ప్రదర్శించాల్సిన ఆయన తన పోస్టును కాపాడుకోవాలనే లక్ష్యంగా వైసీపీ నేతలు మెప్పుపొందేందుకు తాపత్రయపడ్డారని విమర్శిస్తున్నారు. వైసీపీ నేతలకు చెందిన ప్రాజెక్టులతోపాటు వారు సిఫారసు చేసిన ప్రాజెక్టుల్లో లొసుగులు ఉన్నప్పటికీ, జీవీఎంసీకి పన్నుల రూపంలో రూ.కోట్లు చెల్లించాల్సి ఉంటుందని తెలిసినప్పటికీ ప్లాన్ దరఖాస్తులను తిరస్కరించకుండా తన లాగిన్‌లో రోజుల తరబడి పెండింగ్‌లో ఉంచేసుకున్నారని జనసేన, టీడీపీ నేతలు ఆరోపించిన విషయం తెలిసిందే. రోజుల తరబడి పెండింగ్‌లో ఉంచడంతో అవన్నీ డీమ్డ్ టు బి అప్రూవ్ అయిపోయాయని, ఆ విధంగా ఆయా ప్రాజెక్టులకు సాంకేతికంగా ఇబ్బందిలేకుండా సాయికాంత్‌వర్మ సహకరించారంటూ ఆధారాలతో సహా బయటపెట్టారు. దీంతో ఉలిక్కిపడిన సాయికాంత్‌వర్మ డీమ్డ్ టుబి అప్రూవల్ అయిన 16 ఫైళ్లను తిరిగి వెనక్కిపంపించాలంటూ ఆగమేఘాల మీద అమరావతిలోని డీటీసీపీకి లేఖ రాసి తెప్పించుకున్నారు. వాటికి సంబంధించి కొన్ని లొసుగులు ఉన్నందున వాటిని పరిష్కరించుకోవాలని, మరికొన్ని పత్రాలు సమర్పించాల్సి ఉన్నందున వాటిని సమర్పించాలంటూ షార్ట్ ఫాల్ రాసి ప్లాన్ దరఖాస్తులను వెనక్కి పంపించేశారు. ఆదేరోజు కమిషనర్ బదిలీ కావడం గమనార్హం.

విశ్వ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

మహారాణిపేట, జూలై 13: స్వర్ణ కారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ సమావేశ మందిరంలో నగర విశ్వ బ్రాహ్మణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణ కమిటీ తీసుకువచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి, నరసింహాచారి, మదుపాక రవి, బాబ్జీప్రసాద్, కొండబాబు, రవి ఉమామహేశ్వరరావు, స్వర్ణమాతా సేవా సంఘం, వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ సంఘం, శ్రీ గాయత్రీ యువజన సేవా సంఘం సభ్యులు, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

దుర్గాగణపతి ఆలయంలో అభివృద్ధి పనులు


భూమి పూజలో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

సీతంపేట, జూలై 13: సీతంపేట ప్రధాన రహదారిలోని దుర్గా గణపతి ఆలయంలో చేపడుతున్న నిర్మాణ పనులను ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శనివారం ప్రారంభించారు. 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవింద్ ఆధ్వర్యంలో ఆలయం సెల్లార్‌లో రూ2 లక్షల నిధులతో స్టోర్‌రూమ్ నిర్మాణానికి ఈ సందర్భంగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీఎల్ సీజన్-3 విజేత వైజాగ్ వారియర్స్

ఫైనల్స్‌లో ఉత్తరాంధ్ర లయన్స్‌పై 87 పరుగుల తేడాతో ఘన విజయం

విశాఖపట్నం (స్పోర్ట్సు), జూలై 13: ఏపీఎల్ సీజన్-3 చాంపియన్ టైటిల్‌ను వైజాగ్ వారియర్స్ కైవసం చేసుకుంది. శనివారం ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో జరిగిన ఫైనల్స్‌లో వైజాగ్ వారియర్స్ 87 పరుగుల తేడాతో ఉత్తరాంధ్ర లయన్స్‌ను చిత్తు చేసి ట్రోఫీని చేజిక్కించుకున్నది. టాస్ గెలిచి వైజాగ్ వారియర్స్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించిన ఉత్తరాంధ్ర లయన్స్ తగిన మూల్యం చెల్లించుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన వైజాగ్ వారియర్స్‌లో ఓపెనర్ అశ్విన్ హెబ్బర్ చెలరేగాడు. కేవలం 56 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, నాలుగు సిక్సర్లతో అజేయ భారీ హాఫ్ సెంచరీ (91 నాటౌట్) సాధించాడు. మరో ఓపెనర్ మునిష్ వర్మ (37), కెప్టెన్ శ్రీకర్ భరత్ (21) రాణించడంతో వైజాగ్ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 189 పరుగులు చేసింది. ఉత్తరాంధ్ర బౌలర్లలో గిరిష్ వాసు (2/26), అయ్యప్ప (1/43), సిర్ల శ్రీనివాస్ (1/21) రాణించారు. లక్ష్య ఛేదనలో ఉత్తరాంధ్ర లయన్స్ 16.3 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌటై భారీ తేడాతో ఓటమి చవిచూపింది. కాగా ఈ టోర్నీలో నిలకడగా రాణించి 456 పరుగులు చేసిన అశ్విన్ హెబ్బర్ ఏపీఎల్ సీజన్-3 మ్యాన్ ఆఫ్ ద టోర్నీగా నిలిచాడు. టోర్నీ ముగింపులో ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ మాంచో ఫెరర్ విజేతలకు చాంపియన్ ట్రోఫీని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కార్యదర్శి గోపీనాథ రెడ్డి పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ పనులు పూర్తి చేయాలి


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మహారాణిపేట, జూలై 13: ఫిషింగ్ హార్బర్‌లో జరుగుతున్న ఆధునికీకరణ పనులను కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి న తర్వాత తొలిసారిగా శనివారం కలెక్టర్ ఫిషింగ్ హార్బర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఆధునిక వసతులతో కూడి న విక్రయ కేంద్రాలు, తాగునీరు, మురుగునీటి కాలువలు, కోల్డ్ స్టోరేజీ, చేపల వేలం కేంద్రాలు తదితర పనులను అధికారులతో కలసి పర్యవేక్షించారు. పలు అంశాలపై మార్గ దర్శకాలను జారీచేశారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఫిషింగ్ మార్కెట్‌లో తాగునీటి సదుపాయం, మురుగు కాలువలను మెరుగుపరచాలని కోరారు. హార్బర్‌లో వ్యర్థాలు లేకుండా చూడాలని ఆదేశించారు. చేపల వేలం కేంద్రాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోర్టు అథారిటీ చీఫ్ ఇంజనీర్ వికాస్, మత్స్యశాఖ జేడీ విజయకృష్ణ, అధికారులు రవి, అరుణకుమార్, జేఈ విశ్వనాథ్, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

‘చంద్రబాబును విమర్శించే స్థాయి అమర్‌కు లేదు’

డాబాగార్డెన్స్, జూలై 13: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు లేదని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబును పనితీరును విశ్వసించకుంటే ఉత్తరాంధ్ర ప్రజలు ఆయనకు పట్టం కట్టేవారు కాదన్నారు. ఈ సమావేశంలో వసంతరావు, వెంకటేశ్వరరావు, ఉమాశంకర్, మురళి మనోహర్ పాల్గొన్నారు.



ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడిగా నారాయణ

అక్కయ్యపాలెం, జూలై 13 : ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా పోతుమహంతి నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రైల్వేన్యూకాలనీలోని ఓ హోటల్‌లో ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో నారాయణ ఎన్నికయ్యారు.

కోడి మెడ కొరికేసిన డ్యాన్సర్‌పై కేసు నమోదు

అనకాపల్లి టౌన్, జూలై 13: వేదికపై డ్యాన్స్ చేస్తూ అతి దారుణంగా కోడి మెడ కొరికిన వ్యక్తిపై అనకాపల్లి పట్టణ పోలీసులు కేసు నమోదుచేసిన విషయం ఆలస్యంగా తెలిసింది. డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమంలో చోటుచేసుకున్న ఈ సంఘటనపై క్రూయల్టీ రెస్పాన్స్ కో-ఆర్డినేటర్ సించాన సుబ్రహ్మణ్యన్ మెయిల్ ద్వారా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తాను ఇన్‌స్టాగ్రామ్‌లో చూసిన ఆ వీడియోను మెయిల్ ద్వారా ఎస్పీకి పంపించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ ఆఫ్ యానిమల్స్ యాక్టు కింద ఈ నెల ఆరో తేదీన పోలీసులు కేసు నమోదుచేశారు. ఈ సంఘటన అనకాపల్లిలో జరిగినట్టు ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. అది విష్ణు ఈవెంట్స్ కళాకారుల ప్రదర్శనగా వీడియో ఆధారంగా గుర్తించినట్టు పట్టణ పోలీసులు తెలిపారు. అయితే ఆ సంస్థ ఏ ప్రాంతానికి చెందినది, సంఘటన ఎక్కడ జరిగిందీ విచారణ జరుపుతున్నారు. కేసును ఎస్ఐ పీవీ రమణ దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ సభ్యుల చెంతకు యువతి

డాబాగార్డెన్స్, జూలై 13: పశ్చిమ బెంగాల్‌లోని రాయిగంజ్ తాలూకా, ఐతగార గ్రామానికి చెందిన సాయిభాను కాటన్ (22) అనే యువతిని ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు ఏయూటీడీ సెక్రటరీ వాసు తెలిపారు. ఆమె ఈనెల 8నఇళ్లు విడిచి వచ్చేయగా, స్థానిక రైల్వేపోలీసులు గుర్తించి టీఎస్సార్ కాంప్లెక్స్‌లోని ఏయూటీడీ మహిళా వసతి గృహంలో ఉంచామన్నారు. ఆమె సోదరుడు జహరుల్‌హక్‌ను విశాఖకు రప్పించి సాయిభానును శనివారం అప్పగించినట్టు వాసు పేర్కొన్నారు.

సాయి ధ్యాన మందిరంలో గురుపౌర్ణమి ఏర్పాట్లు

అక్కయ్యపాలెం, జూలై 13: గ్రేటర్ 42వ వార్డు రైల్వేన్యూకాలనీ ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయిధ్యానమందిరంలో ఈనెల 21 వతేదీన గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు తెలిపారు. ధ్యానమందిరంలో శనివారం ఈ మేరకు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబాకు క్షీరాభిషేకాలు, సుగంధ ద్రవ్యాల అభిషేకాలు భక్తులు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమమంలో వి డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్, కేఎంకే రమేష్, ఆడిటర్స్ కె.నారాయణ, బుకారి మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజును సత్కరించిన గవర్నర్


పుష్పగుచ్ఛమిస్తున్న గవర్నర్ హరిబాబు

విశాఖపట్నం, జూలై 13: విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించిన పి.విష్ణుకుమార్‌రాజును మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు శనివారం తన నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి సుహాసినీ ఆనంద్ పాల్గొన్నారు.

27వ వార్డులో పర్యటన


సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్

అక్కయ్యపాలెం, జూలై 13 : గ్రేటర్ 27వ వార్డులో కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జితో కలిసి జీవీఎంసీ ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, నీటి సరఫరా శాఖాధికారులు శనివారం పర్యటించారు. డొండపర్తి, నెహ్రూ బజార్ తదితర ప్రాంతాల్లో సమస్యలను గుర్తించారు. తొలుత డొండపర్తిలో శిథిల మీసేవ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ చెత్తా చెదారాలతో పేరుకుపోవడంతో పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. డీఈఈ శ్రీనివాసరాజు, ఏఎం హెచ్‌వో ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, వార్డు టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, పాల్గొన్నారు.





ఏయూలో అక్రమాలపై విచారణకు మీనమేషాలు

... 3వ పేజీ తరువాయి

లేకున్నా గైడ్‌గా ఎలా నియమిస్తారని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయాన్ని ‘ఆంధ్రజ్యోతి’ ప్రచురిస్తే, టీడీఆర్ హబ్ డీన్ జేమ్స్ స్టీఫెన్ ఆమె నియామకాన్ని సమర్థిస్తూ ప్రకటన ఇచ్చారు. ప్రొసీజర్ ప్రకారమే నియమించామని చెబుతున్నారు. అది అవాస్తవమని, నిబంధనలు తుంగలో తొక్కి ఆమెకు అక్కడ అగ్రాసనం వేశారని అంతా కోడై కూస్తున్నా యూనివర్సిటీ తరఫున ఎవరూ స్పందించడం లేదు. దానిపై విచారణ చేస్తామని గానీ, ఆమెను తొలగిస్తామని గానీ అధికారికంగా ఎవరూ చెప్పడం లేదు. ఇప్పటికీ యూనివర్సిటీ ప్రసాదరెడ్డి కనుసన్నల్లోనే నడుస్తోందని చెప్పడానికి ఇదే పెద్ద ఉదాహరణ. విశాఖపట్నంలో గల తెలుగుదేశం నాయకులు... ఇక్కడి పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వర్సిటీని గాడిలో పెట్టే వారికి బాధ్యతలు అప్పగించేలా కృషిచేయాల్సి ఉంది. ఇదిలావుండగా ఇన్‌చార్జి వీసీగా ఐఏఎస్ అధికారిని నియమిస్తారనే ప్రచారం జరుగుతోంది. అలాకాకుండా సీనియర్ ప్రొఫెసర్‌కే ఆ బాధ్యతలు ఇస్తే ప్రక్షాళన చేయవచ్చునంటున్నారు.

ఖజానా కార్యాలయం ప్రక్షాళన

... 3వ పేజీ తరువాయి

బదిలీ చేయాలని యోచిస్తున్నారు. ఆదేవిధంగా సంఘ బాధ్యులమని చెబుతూ విశాఖలో ఉన్న వారిని బయటకు పంపాలని నిర్ణయించారు. అందరినీ ఒకేసారి కాకుండా విడతలు వారీగా పంపాలని నిర్ణయించినట్టు తెలిసింది. కార్యాలయంలో ఎక్కువ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక అధికారిని విశాఖ నుంచి బదిలీ చేయాలని ఉన్నతాధికారులు యోచిస్తున్నట్టు సమాచారం. త్వరలో జరగనున్న సాధారణ బదిలీల సమయంలో సాగనంపాలా? లేదా ముందుగానే పంపించాలా...అన్నదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మరో అధికారికి కార్యాలయంలో కీలక బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నారు. కాగా మూడు నెలల క్రితం సెలవుపై వెళ్లిన ఇద్దరు ఉద్యోగులను వెనక్కి పిలిపించారు. కార్యాలయంలో ఎక్కువ బాధ్యతలు ఉన్న సిబ్బంది నుంచి కొన్ని శాఖలు సెలవు నుంచి వెనక్కి వచ్చిన ఉద్యోగులకు అప్పగించారు. ఇదిలావుండగా ఇప్పటికీ కొందరు సిబ్బంది చేతివాటం చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

CLASSIFIEDS

ASTROLOGY

★ ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లొమా కోర్సులు * ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ * అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో @ గాయత్రి కాలేజ్, ద్వారకానగర్ & @ అమర్ కాన్సెప్ట్ స్కూల్ NAD కొత్తరోడ్. J. శ్రీనివాస్. ✆ 9966666659, 9441389808. www.icasindia.org AJV_192562

CHANGE OF NAME

★ I, SAKSHI NILESH AGRAWAL (New Name), W/o. Nilesh Agrawal, previously called SASKHI AGRAWAL (Old Name), resident of 7-5-84/35, F.No.301, 302, Jasti Square Apartments, Beach Road, Pandurangapuram, Visakhapatnam-530003, Andhra Pradesh. Now changed my name from SAKSHI AGRAWAL (Old Name) to SAKSHI NILESH AGRAWAL (New Name). Henceforth I will be called as SAKSHI NILESH AGRAWAL (New Name) for all purpose. AJV_192456

CHANGE OF NAME

★ I, PACHIMALA VENKATA LAKSHMI (Old Name), W/o. Chinta Buji Babu, resident of 6-103, Nagullanka, P.Gannavaram, Dr. B.R. Ambedkar Konaseema. Change my name from PACHIMALA VENKATA LAKSHMI (Old Name) to CHINTA VENKATA LAKSHMI (New Name) henceforth I am being called as CHINTA VENKATA LAKSHMI (New Name), W/o. Chinta Buji Babu for all purposes. AJV_192457

CHANGE OF NAME

★ I, PEDAPATI SRINIVAS RAO (Old Name), S/o. Pedapati Mohana Rao, resident of 2-241, Chintalamori, Podutota, Malkipuram, East Godavari. Change my name from PEDAPATI SRINIVAS RAO (Old Name) to PEDAPATI SRINIVASA RAO (New Name) henceforth I am being called as PEDAPATI SRINIVASA RAO (New Name), S/o. Pedapati Mohana Rao for all purposes. AJV_192458

CHANGE OF NAME

★ I, PEDAPATI SANGETA (Old Name), W/o. Pedapati Srinivasa Rao, resident of 2-241, Chintalamori, Podutota, Malkipuram, East Godavari. Change my name from PEDAPATI SANGETA (Old Name) to PEDAPATI SANGEETHA (New Name) henceforth I am being called as PEDAPATI SANGEETHA (New Name), W/o. Pedapati Srinivasa Rao for all purposes. AJV_192459

CHANGE OF NAME

★ I, PEDAPATI SRINVVAS RAO (Old Name), S/o. Pedapati Mohana Rao, resident of 2-241, Chintalamori, Podutota, Malkipuram, East Godavari. Change my name from PEDAPATI SRINVVAS RAO (Old Name) to PEDAPATI SRINIVASA RAO (New Name) henceforth I am being called as PEDAPATI SRINIVASA RAO (New Name), S/o. Pedapati Mohana Rao for all purposes. AJV_192460

FINANCE

రిటైర్డ్ పెన్షనర్స్ బుక్‌లుపైన, Govt. ఉద్యోగస్తులకు పేస్లిప్‌పైన సులభవాయిదా పద్ధతిలో ఫైనాన్స్ మరియు అన్ని తరగతుల వారికి డాక్యుమెంట్స్‌పైన తనఖా Pvt ఫైనాన్స్ 10లక్షలు లోపు ఇవ్వబడును. సిబిల్ చూడబడదు సెల్: 9666547338 AJD_186716

WANTED

★ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ వైజాగ్ కొరకు అనుభవం కలిగిన ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 20,000/- సంప్ర: 9492173888 AJH-14305

MIXED REALITY BAT కు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను

ప్రముఖ META SHOT కంపెనీ (MIXED REALITY BAT) కు A.P.లోని అన్ని జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. సం.ప్ర. సెల్: 70321 74231, 80964 90964 AJR-2674

REAL ESTATE

FLATS FOR SALE

★ 100% Vastu Compliant, East Facing, 950 sft, Pendurthi. Just 1 km from National Highway. Contact: 9703218377 AJV_192455

★ Gated Community Premium Deluxe Flats Ready to occupy 2 BHK 1250 sft. & 3 BHK 1512 sft. E/F No GST @ Madhurawada. Ph: 70134 09070, 93229 95678 AJV_183186

★ RERA Approved 2 BHK 1080sft. North-South facing Flats near PM Palem Last Bus Stop, Madhurawada. Ph: 99491 74550 AJV_183185

★ 1050 sft. North Facing with Car Parking, Lift @ Arilova, Near TIC Point. Contact: 7893944779, 9848549791 AJV_192956

PLOT FOR SALE

★ చినముషిడివాడ శారదాపీఠం దగ్గర సాయినగర్‌లో 167 చ॥గ॥ N/F బిట్టు & చినముషిడివాడ శారదాపీఠం దగ్గర 210 గ॥ 3 BHK G+3 లిఫ్ట్ / గ్రూప్ హౌస్ అమ్మకం. సంప్ర॥ 9160065707, 6302092839 AJV_192559

★ SPOT REGISTRATION VMRDA & RERA Approved Plots Sale @ Kothavalasa, Bhogapuram, Atchutapuram with all amenities. Ph: 9949233989 AJV_192957

★ Vuda 538 sq.yds (269x2) West Facing, 50 ft. Road, Padmavati Nagar, Walkable to Vepagunta to Simhachalam 200 ft. BRTS Road. Cont.: 8309494629, 9885180930 AJV_183400

» VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న, కంచికచర్ల శ్రీ గంధం, ఎర్రచందనం మొక్కలతో చ.గ. 1,900/- నుండి 18,500/- ఇళ్ళ ప్లాట్స్, ఫామ్ హౌస్ ప్లాట్ సెంట్ 1,90,000/- సంప్ర : 63028 55524. AJB_41

» VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్ చ.గ. 1,900/- నుండి 18,500/- సంప్ర : 73373 11924 AJB_32

HOUSE FOR SALE

★ అగనంపూడి, దొంకాడ, BC కోలనీ నందు 146 గ॥లలో రెండు పోర్షన్ల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9010033886, 9010044995 AJV_192565

LAND FOR SALE

★ అనకాపల్లికి 40 కి.మీ. దూరంలో 19 ఎకరాలు పామాయిల్ & 11 ఎకరాలు జీడి, టేకు మొక్కలు 3 బోర్లు, విడివిడిగా 4 ఎకరాలు లేదా 5 ఎకరాలు అమ్మకమునకు కలదు. సెల్: 8074144882. AJV_192566

★ 2 ఎకరాల మామిడితోట పూర్తి ఫెన్సింగ్ / గేట్ బోర్‌వెల్ మోటార్‌తో 40 మామిడి చెట్లు, 15 నుండి 20 సం. వయస్సు గల 900 టేకు చెట్లు & డెయిరీ ఫామ్ 900 Sft. షెడ్ @ 1.80 లక్షలకు అమ్మకం. ఫోన్ : 98483 72035. AJV_192558

ADMISSIONS

★ చోడవరంలో పారా మెడికల్ 2 సం॥ల డిప్లొమా కోర్సులు D.M.L.T., D.M.S.T., D.M.I.T., D.M.P.H.A. (M) ఇంటర్ పాసైన వారు అడ్మిషన్ కొరకు. మదర్‌థెరిసా ఇనిస్టిట్యూట్, సెల్ : 8019512349 AJV_192560

★ Degree, B.Tech., MBA, Diploma, B.Ed., Medical మరియు ఇతర కోర్సులలో అడ్మిషన్స్. పాస్ గ్యారంటీ కలదు. రెగ్యులర్ మరియు డిస్టెన్స్ మోడ్. సంప్ర॥ 7997296796 AJV_192568

HOME TUITIONS

★ S.S. HOME TUITIONS. KG to PG, SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, +1, +2), Diploma & B.Tech (All Bran). Want M/F. Cont.: 7799885853, 8309358985 AJV_192989

SITUATION VACANT

WANTED

★ Adms Electrical Vehicle మార్కెటింగ్ చేయుటకు (MLM Leaders, LIC, Agrigold) టీం లీడర్స్ కావలెను. జీతం : 20 వేలు + ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥ 8897221102, 7989477088 AJV_192557

★ వారాహి పోర్టబుల్ క్యాబిన్స్, ప్రస్తుత మార్కెట్‌లో అత్యంత ఆదరణ పొందుతున్న పోర్టబుల్ క్యాబిన్స్ ప్రొడక్షన్ కొరకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. గొల్లపాలెం జంక్షన్, అనకాపల్లి రోడ్, పెందుర్తి, వైజాగ్. సంప్ర॥ 7013220262 AJV_192889

★ విశాఖపట్నం / అనకాపల్లి జిల్లాల్లో హిమాలయ క్వాలిటీ స్వీట్స్ వారి స్వచ్ఛమైన నేతి, డ్రై ఫ్రూట్స్ మాదుగుల హల్వా బెట్ డోర్ స్టాల్స్ నందు పనిచేయుటకు 24 మంది యువతీ, యువకులు కావలెను. జీతం: 18,000/-. సెల్: 7731836996 AJV_192564

WANTED TEACHERS

★ Wanted Teachers Higher English and Social Teachers for School in Pendurthi. Contact : 9494633698. AJV_192567

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact :
9963231176
9966165093



నుజ్జునుజ్జయిన బస్సు ముందుకు భాగం

తప్పిన పెను ప్రమాదం

నుజ్జునుజ్జయిన ఓ బస్సు ముందు భాగం

అగనంపూడి, జూలై 13: జాతీయ రహదారి అగనంపూడి పైడిమాంబ ఆలయం సమీపంలో శనివారం పెను ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నుంచి నగరానికి వస్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు సరిగ్గా అగనంపూడి వద్దకు వచ్చేసరికి ముందు వెళుతున్న మరో ప్రైవేటు బస్సు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి దానిని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో హైదరాబాద్ నుంచి వస్తున్న బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఉక్కు విలీన దీక్ష

ఉక్కుటౌన్‌షిప్, జూలై 13: స్టీల్‌ప్లాంటును సెయిల్‌లో విలీనం చేయాలని, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్రం విరమించుకోవాలన్న అంశాలపై ఉక్కు అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సీ-భవన్ వద్ద ఉక్కు విలీన దీక్షను చేపట్టనున్నట్టు అధికారుల సంఘం ప్రతినిధులు కాటం చంద్రరావు, కేవీడీ ప్రసాద్, చంద్ర వెంటేశ్వరరావు, నరసింహ పేర్కొన్నారు. సెయిల్‌లో ఉక్కు కర్మాగారాన్ని విలీనం చేయాలని పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఆ దిశగా ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం దారుణమన్నారు. తీవ్రమైన వర్కింగ్ క్యాపిటల్ వల్ల ముడిసరకు కొనలేక భారీగా ఉత్పత్తిని, రెవెన్యూను ప్లాంట్ కోల్పోతుందన్నారు. ఉక్కు విలీన దీక్షను అన్ని వర్గాల వారు విజయవంతం చేయాలని వారు కోరారు.

దీక్షకు ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ మద్దతు

స్టీల్‌ప్లాంట్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టనున్న ఉక్కు విలీన దీక్షకు ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సంపూర్ణ మద్దతునిస్తూ దీక్షలో పాల్గొంటుందని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బయ్యే మల్లయ్య, అధ్యక్షుడు బొండ తౌడన్న తెలిపారు.

అభివృద్ధి పనులు పరిశీలన

అక్కిరెడ్డిపాలెం, జూలై 13: జీవీఎంసీ 69వ వార్డు పరిధిలో పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి శనివారం పరిశీలించారు. హరిజనజగ్గయ్యపాలెంలో నిర్మిస్తున్న రోడ్లు, కాలువల పనులను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నాతయ్యపాలెం కృష్ణమహంతి చెరువు ఆధునీకరణతో పాటు మోడ్రన్ లైటింగ్ పనులను ఆయన పర్యవేక్షించారు. ఆయా అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేసి ప్రజలు వినియోగించుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట కాలనీ నాయకులు పి.అప్పారావు, ఎల్.రాంబాబు, తదితరులు ఉన్నారు.

మల్కాపురంలో వీధి నాటిక ప్రదర్శన

మల్కాపురం, జూలై 13: హెచ్‌పీసీఎల్, జీవీఎంసీ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ పఖ్వాడా పక్షోత్సవాల్లో భాగంగా శనివారం మల్కాపురం మెయిన్‌రోడ్డులో భద్రం ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీ కళాకారులు స్వచ్ఛ భారత్‌పై వీధి నాటికను ప్రదర్శించారు. డేవిడ్ రాజు నేతృత్వంలో తడి-పొడిచెత్త ప్లాస్టిక్ వాడకం, పర్యావరణ పరిరక్షణ, చేతి సంచుల వాడకం, ఎకో వైజాగ్ తదితర అంశాలపై కళాకారులు నాటికను ప్రదర్శించారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగంతో అనర్థాలను వివరించారు.

'గొన్నా' కళాశాలలో నాక్ బృందం పర్యటన

అగనంపూడి, జూలై 13: జీవీఎంసీ 85వ వార్డు పరిధి గొన్నవానిపాలెంలో గల గొన్నా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాక్(ఎన్ఏఏసీ) బృందం పర్యటించింది. బృందం చైర్మన్ డాక్టర్ తపన్ గొగోయ్, కమిటీ కో-ఆర్డినేటర్ డాక్టర్ హెచ్‌సీ పురోహిత్, సభ్యులు డాక్టర్ రవీంద్రలు కళాశాలలోని అన్ని విభాగాలను పరిశీలించారు. విద్యార్థుల కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు ఇక్కడ ఉన్నాయో .. లేదా క్షుణ్ణంగా పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి గొన్నా హేమచంద్‌నాయుడు, పూర్వ ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **భారతీయుడు-2:** జగదాంబ, శారద, మెలోడీ, రమాదేవి, సంగం, వెంకటేశ్వర-1, కిన్నెర, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక) శ్రీకన్య సినీపోలీస్ (మధురవాడ), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్-1 (పెందుర్తి).

● **కల్కి:** శరత్, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), శ్రీకన్య, గణేష్, సప్తగిరి (తగరపువలస)

● **సారంగదరియా :** శ్రీవెంకటేశ్వర, శ్రీ నరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 37, టమాటా 48, వంకాయలు (తెలుపు) 34, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 26, పచ్చిమిర్చి 70, కాకరకాయలు 40, బీరకాయలు 30, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 42, క్యాబేజీ 32, క్యారెట్ 30, దొండకాయలు 30, బంగాళదుంపలు 32, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 120, అల్లం (పాతది) 140, బరబటి 32, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 75, గోరుచిక్కుడు 50, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 100, పొటల్స్ 40, కీరదోస 32, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 38, చిలగడదుంపలు 36, కంద 60, దేముడుచిక్కుడు 84, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 34, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 30, కర్ర పెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 28, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	575
విజయనగరం	579
శ్రీకాకుళం	579

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 95
ఫారం ధర	-- 115
విత్ స్కిన్	-- 200
స్కిన్‌లెస్	-- 210

మరికొన్ని సిటీ వార్తలు పేజీ 10లో..

మురుగు కాలువల సమస్యను పరిష్కరించండి

అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గణబాబు

ఎన్.ఎ.డి.జంక్షన్, జూలై 13: రైల్వే ఇంజనీరింగ్ అధికారులు, జీవీఎంసీ అధికారులు సమన్వయంతో మురుగునీటి కాలువల సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే గణబాబు అధికారులను ఆదేశించారు. ఎన్ఏడీ నుంచి కంచరపాలెం వెళ్లే వరకు రైల్వే లైన్‌ను ఆనుకుని ఉన్న ప్రాంతాలను శనివారం ఆయన జీవీఎంసీ అధికారులు, రైల్వే అధికారులతో కలిసి పర్యటించారు. ముందుగా ఎన్ఏడీ ఫ్లైఓవర్ వద్ద మురుగునీటి డ్రైనేజీ పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఎన్ఏడీ గణేశ్‌నగర్, తారక రామ అపార్ట్‌మెంట్, కరాస, ప్రియాంక కాలనీ అపార్ట్‌మెంట్ మీదుగా డ్రైనేజీ నుంచి వెళ్తున్న తీరు, నిలిచిపోయిన మురుగును ఆయన పరిశీలించారు. శ్యామ్‌నగర్ కాలనీ, కంచరపాలెం వెళ్లే డ్రెయిన్లను చూశారు. మురుగు నీటి నిల్వ వల్ల ప్రజలు రోగాల బారిన పడటమే కాకుండా తమ గృహాలు కూడా దెబ్బతింటున్నాయని ఆయా ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే వద్ద వాపోయారు. కాలనీలను ఆనుకొని కొద్ది దూరంలోనే రైల్వే ట్రాక్‌లు ఉండడంతో అక్కడ పక్కా డ్రైనేజీ సదుపాయం లేదని గుర్తించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ బొమ్మిడి రమణ, రైల్వే సీనియర్ అధికారి నారాయణరావు, ఎస్ఈ వేణుగోపాల్ సీఎంహెచ్‌వో నరేశ్, డీఈ విజయకుమార్, టీడీపీ నాయకుడు ఎం.వాసుదేవరావు, ఎలమంచిలి ప్రసాద్, పైడిరాజు తదితరులు ఉన్నారు.



శ్యామ్‌నగర్‌లో డ్రైనేజీని పరిశీలిస్తున్న గణబాబు, అధికారులు

ఉక్కు పరిరక్షణ కోసం ఆంధ్రులందరూ ఉద్యమించాలి

పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ

కూర్మన్నపాలెం, జూలై 13: స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఆంధ్రులందరూ ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 1,248వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలో ఉంచేలా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువాళ్లంతా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగాలు చేసిన అమర వీరులకు జోహార్లు అని అన్నారు. నాయకుడు వరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.ఐదు వేల కోట్లు పెట్టుబడి పెడితే తిరిగి ట్యాక్సుల రూపంలో 50 వేల కోట్లు చెల్లించిన ఘనత స్టీలు ప్లాంట్‌కు ఉందన్నారు. ఉక్కు సాధన కోసం త్యాగాలు చేశారని, అంతటి చరిత్ర ఉన్న కర్మాగారాన్ని ప్రైవేటీకరణం చేస్తామంటే కార్మికులు ఎవరూ చూస్తూ ఊరుకోరన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో పోరాట కమిటీ నాయకులు, కార్మికులు

న్యాయ విద్యలో సమూల మార్పులు

- న్యాయ నిపుణులకు మెండుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె మన్మథరావు

సబ్బవరం, జూలై 13 : జాతీయ స్థాయిలో న్యాయ విశ్వవిద్యాలయాల స్థాపనతో న్యాయవిద్యలో సమూల మార్పులు చోటుచేసుకున్నాయని, న్యాయాన్ని అధ్యయనం చేసే విధానం మారిందని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు అన్నారు. సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో మొదటి సంవత్సరం ప్రవేశం పొందిన విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జస్టిస్ మన్మథరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. న్యాయ విద్యను పూర్తి చేసివారికి అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. మీడియేషన్, ఆర్బిట్రేషన్, మారిటైం, ఇంటిలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్‌ల్లో వివిధ కార్పొరేట్ సంస్థల ద్వారా అనేక అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఈనేపథ్యంలో అనేకమంది న్యాయ విద్య పట్ల ఆకర్షితులవుతున్నారన్నారు. వర్సిటీలు కూడా అంతే ప్రాధాన్యతతో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషిచేస్తున్నాయని చెప్పారు. దేశంలో న్యాయ నిపుణుల అవసరం ఎంతో ఉందన్నారు. గ్రాడ్యుయేషన్ తరువాత ఎక్కువ మంది లైటిగేషన్ వైపు కాకుండా కార్పొరేట్ రంగాల వైపు వెళుతున్నారని, అందువల్ల క్షేత్ర స్థాయిలో న్యాయ నిపుణుల కొరత వస్తుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఎక్కువ మంది సామాజిక బాధ్యతను నిర్వర్తించేందుకు లోకల్ కోర్టులలో కొంతకాలం ప్రాక్టీసు చేసినట్టయితే ట్రయిల్ కోర్టు అనుభవం రావడంతో పాటు ఎక్కువ మంది లాయర్లు అందుబాటులోకి వస్తారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువ మంది లా స్కూల్ నుంచి న్యాయమూర్తులుగా ఎంపిక అవుతున్నారన్నారు. అందువల్ల వారికి కోర్టు ప్రొసీజర్ మీద అవగాహన తక్కువగా ఉంటుందన్నారు. న్యాయ విద్యార్థులు ఒక సోషల్ ఇంజనీర్‌లా తయారవ్వాలని ఆకాంక్షిస్తూ నూతనంగా చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన వీసీ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు మాట్లాడుతూ.. న్యాయ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. జస్టిస్ మన్మథరావు న్యాయ శాస్త్రంలో పరిశోధన చేశారని, ఇంకా కొనసాగిస్తున్నారని, ఆయన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మథరావును వీసీ సూర్యప్రకాశరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ నందిని సీపీ, అకాడమిక్ డీన్ సోమా భట్టాచార్య, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మథరావును జ్ఞాపికతో సత్కరిస్తున్న వీసీ సూర్యప్రకాశరావు

కాంట్రాక్టు కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి

కరపత్రాలు పంపిణీ చేసిన యూనియన్ ప్రతినిధులు

సింధియా/మల్కాపురం, జూలై 13: అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని విశాఖ ఇండస్ట్రియల్ ఏరియా కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ లేబర్ యూనియన్ ప్రభుత్వాన్ని, పరిశ్రమల యాజమాన్యాలను డిమాండ్ చేసింది. ఈ మేరకు ముద్రించిన కరపత్రాలను యూనియన్ ప్రతినిధులు శనివారం వివిధ ప్రాంతాల్లో పంపిణీ చేశారు. పరిశ్రమల యాజమాన్యాలు, గుత్తేదారులు కుమ్మక్కై అసంఘటిత రంగ కార్మికులను ఆర్థికంగా బలహీన పరుస్తున్నాయని, శ్రమ దోపిడీతో పాటు వేతనాల చెల్లింపులో అవకతవకలకు పాల్పడుతున్నారని కరపత్రంలో పేర్కొన్నారు. రోజుకు అన్ స్కిల్డ్‌కు కార్మికునికి రూ.651, సెమీ స్కిల్డ్‌కార్మికునికి 734, స్కిల్డ్‌కు 862, హై స్కిల్డ్‌కు రూ.948 చొప్పున చెల్లించాలన్నారు. వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నియామక పత్రాలు ఇవ్వాలని, ప్రతినెలా వేతనానికి సంబంధించిన పే స్లిప్ ఇవ్వాలని, ఈఎస్ఐ ఆస్పత్రి సౌకర్యం, తదితర డిమాండ్లను పరిష్కరించాలంటూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకుడు అప్పలరాజు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అసైన్డ్ భూములు ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు చెక్ పెట్టాలి

విదసం ఐక్యవేదిక రాష్ట్ర సమితి సమన్వయకర్త బూసి వెంకటరావు

విశాఖపట్నం, జూలై 13: గత వైసీపీ ప్రభుత్వమిచ్చిన జీవో 596 సవరణతో ఎస్సీలకు చెందిన అసైన్డ్ ఫ్రీ హోల్డ్ భూముల ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు చెక్ పెట్టాలని విదసం ఐక్యవేదిక రాష్ట్ర సమితి సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. రామా టాకీస్ రోడ్డులోని అంబేడ్కర్ భవన్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్రీ హోల్డ్ చేసిన అసైన్డ్‌భూముల కొనుగోలులో జరుగుతున్న అక్రమాలను అడ్డుకట్టకు అసైన్డ్ భూముల క్రయవిక్రయాలు ఎస్సీల నుంచి ఎస్సీలకు, బీసీల నుంచి బీసీలకు మధ్యనే జరిగేలా షరతులతో జీవో సవరణ చేయాలని కోరారు. 35/2023 అసైన్డ్ చట్ట సవరణ జీవో రాక ముందే మాజీ సీఎస్ జవహర్‌రెడ్డి, వైసీపీ నాయకులు రైతులను మభ్యపెట్టి ముందస్తు ఒప్పందాలతో బినామీలు, దళారుల ద్వారా వందల ఎకరాల అసైన్డ్ భూములు అక్రమంగా కొనుగోలు చేసి ఇన్‌సైడ్ ట్రేడింగ్ పాల్పడినట్టు ఆయన ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 34వేల ఎకరాల అసైన్డ్ భూములు రిజిస్ట్రేషన్లు కాగా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో 2 వేల ఎకరాల వరకు రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. నిజమైన హక్కుదారుల వివరాలు వెబ్ ల్యాండ్‌లో నమోదు కాకుండా కలెక్టర్ ఆదేశాలతో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి వైసీపీ నేతలు భారీ కుంభకోణానికి పాల్పడ్డారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కొంతమంది పెద్దలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని దళిత అసైన్డ్ రైతులకు ఫ్రీ హోల్డ్‌కు ముందు రూ.2 లక్షల చొప్పున ఇచ్చి ఎకరా రూ.రెండు మూడు కోట్ల విలువైన భూములను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకే కాజేశారని దుయ్యబట్టారు. అసైన్డ్ భూములు ఇన్‌సైడ్ ట్రేడింగ్‌పై కూటమి ప్రభుత్వం కాపీ లాగుతుందన్నారు. అసైన్డ్ భూముల అమ్మకాలు, కొనుగోలుపై షరతులు విధించాలన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు సోడాదాసి సుధాకర్, ఈతలపాక సుజాత, జాజ ఓంకార్, బల్ల కుమార్, భాస్కరరావు, ప్రసాద్, నిర్మల, రవి, శేఖర్, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బూసి వెంకటరావు



స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్‌భట్‌తో సెఫీ ప్రతినిధులు

స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించిన సెఫీ ప్రతినిధులు

ఉక్కుటౌన్‌షిప్, జూలై 13: స్టీల్ ఎగ్జిక్యూటివ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సెఫీ) చైర్మన్ నరేంద్రకుమార్ మంచోర్, ప్రధాన కార్యదర్శి అబాకస్ మల్లిక్, పలువురు కార్యవర్గ సభ్యులతో పాటు బిలాయ్ స్టీల్‌ప్లాంట్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పర్వీందర్‌సింగ్ శనివారం స్టీల్‌ప్లాంటును సందర్శించారు. తొలుత సీజీఎం (వర్క్స్) శ్రీధర్‌తో వారు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్‌భట్‌తో భేటీ అయ్యారు. స్టీల్‌ప్లాంటును 20ఎంటీ సామర్థ్యానికి విస్తరించేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని సీఎండీ వివరించారు. ఉక్కు ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించి, వాటిని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ అధికారుల సంఘం ప్రతినిధులు కేవీడీ ప్రసాద్, చంద్రరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీయాలి

కంచరపాలెం, జూలై 13: విద్యార్థులలో అంతర్గత నైపుణ్యాలను వెలికితీసేందుకు ట్యూషన్ కేంద్రాలు కృషి చేయాలని వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ కె.రమాప్రభ అన్నారు. స్థానిక బీఎస్ఆర్ భవనంలో ట్యూషన్ సెంటర్ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాంతీయ శిక్షణ శిబిరాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ శిబిరంలో వివిధ జిల్లాలకు చెందిన ట్యూషన్ సెంటర్స్ నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమంది ట్యూషన్ సెంటర్ల నిర్వాహకులు అధిక ఫీజులు వసూలు చేస్తూ కేవలం హోంవర్క్‌లు మాత్రమే చేయించే పరిస్థితి ఉందన్నారు. ఉల్లాసవంతమైన బోధన ద్వారా చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. ఆసరా సంస్థ, విశ్వమానవ సంక్షేమ సంఘం సహకారంతో 2019 నుంచి వీసీసీ ఆధ్వర్యంలో ఉచిత ట్యూషన్ కేంద్రాలను తాము ఏర్పాటు చేస్తున్నామని రమాప్రభ వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన ట్యూషన్ సెంటర్ల నిర్వాహకులు, వి.వి.జయ, కొండమ్మ, కృష్ణారావు, ఆమని, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హరింధిర పసాద్

గిరి ప్రదక్షిణలోగా బీఆర్‌టీఎస్ పనులు పూర్తవ్వాలి

- జీవీఎంసీ అధికారులకు కలెక్టర్ ఆదేశం

సింహాచలం, జూలై 13 : ఈనెల 20న జరిగే సింహగిరి ప్రదక్షిణ ఉత్సవానికి ముందే బీఆర్‌టీఎస్ సింహాచలం కారిడార్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర్ ప్రసాద్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన గోశాల కూడలి నుంచి అడివివరం కూడలి వరకు జరుగుతున్న గిరి ప్రదక్షిణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్సవానికి లక్షలాదిగా భక్తులు తరలివస్తారని, ముందుగానే బీఆర్‌టీఎస్ రహదారి పనులు పూర్తి కావాలన్నారు. రహదారితో పాటు అవసరమైన విద్యుత్ దీపాలను సిద్ధం చేయాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మార్గం పొడవునా తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కొండదిగువ తొలిపావంచా వద్ద కొబ్బరికాయలు కొట్టేందుకు చేస్తున్న ఏర్పాట్లను దేవస్థానం అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన పోలీసు బందోబస్తు, క్యూలైన్ ఏర్పాటు చేయాలని ఈఓ శ్రీనివాసమూర్తిని ఆదేశించారు. ఉత్సవం నిర్వహణపై త్వరలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని, ఆలోగా పెండింగ్ పనులను పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ రవికృష్ణరాజు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్, ఎస్ఈ వినయ్‌కుమార్, దేవస్థానం ఈఈలు డిజి శ్రీనివాసరాజు, బి. రాంబాబు, డీఈఈలు రామరాజు (హరి), నాగేశ్వరరావు, జోన్-8 కమిషనర్ హైమావతి పాల్గొన్నారు.

వాంబే కాలనీలో వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పెదగంట్యాడ, జూలై 13: వాంబేకాలనీ వెంకటాద్రిపై వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకాలు జరిపారు. అనంతరం నూతన వస్త్రాలు, తులసీమాలలతో అలంకరించి పూజలు జరపగా, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల, తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్న సమారాధన చేపట్టారు.



శ్రీవారి పూజల్లో పాల్గొన్న ఎం.వెంకయ్యనాయుడు, తదితరులు

ఎస్టీబీఎల్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న వెంకయ్యనాయుడు

అక్కిరెడ్డిపాలెం, జూలై 13: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రాన్ని శనివారం మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సందర్శించారు. ఎస్టీబీఎల్ చైర్మన్ గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణకుంభంతో వెంకయ్యనాయుడికి స్వాగతం పలికారు. తోమాల సేవలో పాల్గొన్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడును బాలాజీ వీరభద్రరావు ఘనంగా సత్కరించి, శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ జగమంత కుటుంబం మనది అనే భావన భారతదేశంలోని హిందూ సాంస్కృతిక సంప్రదాయంలో ఉండడం మనకెంతో గర్వకారణమన్నారు. నేటి యాంత్రిక యుగంలో అందరికీ ఆధ్యాత్మిక భావన ఎంతో అవసరమని, దీనికి దేవాలయాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, లేళ్ల కోటీశ్వరరావు, పాలక మండలి సభ్యులు జీవీ కృష్ణయ్య, వి.జీవన్‌బాబు, నరసింహరావు, సుబ్బారావు, మహేశ్, బీజేపీ 'గాజువాక' కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, నాయకులు దీనంకొండ కృష్ణంరాజు, పులి వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడును కలిసిన 'దీనంకొండ'

గాజువాక: విశాఖ పర్యటనకు విచ్చేసిన మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు నగరంలో కలిశారు. తమ సేవా సంఘం విద్య, వైద్యం, అనాథలను ఆదుకునేందుకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గాజువాకలో పర్యటించాలని వెంకయ్యనాయుడును కోరారు. కార్యక్రమంలో పావని, కిశోర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న హెల్ సెంటర్ అధికారులు, డ్వాక్రా మహిళలు

గోపాలపట్నం, జూలై 13: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలందరూ తగిన జాగ్రత్తలను పాటించాలని వైద్య సిబ్బంది కోరారు. ఈ మేరకు శనివారం కంపరపాలెం కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ అధికారులు మాట్లాడుతూ దోమల వల్ల విషజ్వరాలు, కలుషిత నీటితో డయేరియా, తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. అందరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. తమ ఇంటి పరిసరాలను అందరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీవో కుమారి, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు కె.నాగమణి, అధిక సంఖ్యలో డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.


బలరామావతారంలో జగన్నాథస్వామి



పూజలందుకున్న బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథస్వామి

అగనంపూడి, జూలై 13: అగనంపూడిలో నిర్వహిస్తున్న రథోత్సవాల్లో భాగంగా శనివారం జగన్నాథస్వామి బలరామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఇంద్రజ్యుమ్న మందిరంలో కొలువుదీరిన బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథస్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు చేయగా, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి దర్శించుకున్నారు. బొర్రమాంబ పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు లలిత, విష్ణు సహస్రనామ పారాయణాలను పఠించారు. అలాగే కామాక్షి భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు కరణం పైడిరాజు, గల్లా సాయికుమార్, నాగేశ్వరరావు, నాగమణి, కుమారి, వరదరాణి ఆలయ మేనేజర్ జగన్నాథరావు, తదితరులు పాల్గొన్నారు.

పంచకర్లను కలిసిన పలువురు ప్రముఖులు



పంచకర్ల రమేశ్‌బాబుతో వీసీ ప్రొఫెసర్ సూర్యప్రకాశరావు, తదితరులు

పెందుర్తి, జూలై 13: స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబును శనివారం సీతమ్మధారలోని ఆయన స్వగృహంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దామోదరం సంజీవయ్య జాతీయ లా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ దాసరి సూర్యప్రకాశ్‌తో అయనతో సమావేశమయ్యారు. అలాగే జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు పంచకర్లను కలిశారు. 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి కలిసి వార్డులోని సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

ఆర్టీసీ బస్సులో గంజాయి పట్టివేత

కూర్మన్నపాలెం, జూలై 13: గంజాయి రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని దువ్వాడ పోలీసులు శనివారం పట్టుకున్నారు. సీఐ ఎర్రంనాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా చోడవరానికి చెందిన కె.రామతేజు అనే యువకుడు గాజువాకలో ఉంటున్న తన స్నేహితుడు ఇంట్లో జరుగుతున్న పుట్టినరోజు వేడుకలకు ఆర్టీసీ బస్సులో బయలుదేరాడు. బ్యాగులో కొద్దిపాటి గంజాయి తెస్తుండగా మంగళపాలెంలో పోలీసులు జరిపిన వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డాడు. దీంతో ఆ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కాగా రామతేజు డిగ్రీ చదువుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'చంద్రబాబుతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిత'

కూర్మన్నపాలెం, జూలై 13: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని భావించే ప్రజలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా చేశారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ అన్నారు. వడ్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసి నెల రోజులు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి నేతలు పవన్‌కల్యాణ్, లోకేశ్, పల్లా శ్రీనివాసరావు, తదితరులు కృషి చేస్తున్నారన్నారు. నాయకులు ఎస్ఎస్ విజయరామరాజు, రాజన్‌రాజు, నాగేశ్వరరావు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

టెట్‌కు ఉచిత శిక్షణ

అక్కయ్యపాలెం, జూలై 13: త్వరలో నిర్వహించనున్న మెగా డీఎస్సీలో అర్హత పరీక్ష టెట్‌కు హాజరయ్యే బ్రాహ్మణ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్టు వైజాగ్ బ్రాహ్మిణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కావూరు చరణ్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు పదో తరగతి టీసీ, బీఈడీ, డీఈడీ ఆధార్, జిరాక్స్ ధ్రువపత్రాలను సమర్పించాలని కోరారు. వివరాలకు ఫోన్: 99625 99790, 92466 25822 సంప్రదించాలని కోరారు.





వన్‌టౌన్‌లో అంధకారం

» వాచ్‌హౌస్ నుంచి పాతపోస్టాఫీసు వరకు వెలగని వీధి లైట్లు.. పట్టించుకోని జోన్ 4 అధికారులు

జగదాంబ కూడలి, జూలై 13: వన్‌టౌన్‌లోని వాచ్ హౌస్ మెయిన్ రోడ్డు నుంచి పాతపోస్టాఫీసు వరకు వీధి లైట్లు వెలగడం లేదు. సాయంత్రం వేళలో షాపుల వద్ద నుంచి వచ్చే వెలుగుతో ఇబ్బందులు తలెత్తడంలేదు. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత మెయిన్ రోడ్డులో దుకాణాలు మూసివేసిన తర్వాత ఈ ప్రాంతమంతా అంధకారం అలుముకుంటోంది. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత టర్నర్ చౌల్ట్రీ ప్రాంగణం, శివాలయం వద్ద, పెట్రోలు బంకు వద్ద వెలుగులు త ప్పా ఎక్కడా వీధి లైట్లు వెలిగే పరిస్థితి కానరావడంలేదు. గత రెండు మూడు రోజులు ఇదే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు వాపోతున్నారు. జోనల్ అధికారులు సమస్య పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. వీధిలైట్లు వెలగపోవడంతో దొంగతనాలకు ఆస్కారముందన్న భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ విద్యుత్ విభాగం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే, వీధి దీపాల నిర్వహణ కాంట్రాక్టర్లు ఇటువైపు కన్నెత్తి చూడడంలేదని చెబుతున్నారు. మరోవైపుకుమ్మరవీధి పరిసరాల్లో ఉదయంవేళల్లోనూ వీధిలైట్లు వెలుగుతున్నాయన్నాయి. నిర్వహణ సక్రమంగా లేక ఇలా పగటి పూట విద్యుత్ దీ పాలు వెలుగుతున్నాయి. జీవీఎంసీ అధికారులు సమస్య పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.


దసపల్లా శివాలయం మెయిన్ రోడ్డులో చీకటి

రక్తమోడిన రహదారి

... 3వ పేజీ తరువాయి

దువ్వాడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రేవతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రేవతి, సతీశ్‌లకు నాలుగేళ్ల క్రితం వివాహం కాగా, ఇద్దరు కుమారులు (భవ్యేశ్, నేహల్‌కుమార్) ఉన్నారు. సతీశ్ ఫార్మాసిటీలోని లారస్ ల్యాబ్‌లో కెమిస్టుగా పనిచేస్తున్నారు.

మాస్టర్ ప్లాన్ మార్పు

... 3వ పేజీ తరువాయి

పందిమెట్ట వరకు ఉన్న రహదారి విషయంలో చాలా తప్పులు చేశారు. అక్కడ దసపల్లా భూములు ఉన్నాయి. అవి అధికార పార్టీ పెద్దల చేతికి వస్తాయని ముందుచూపుతో అక్కడ నిర్మించబోయే బహుళ అంతస్థుల భవనాలకు అనుకూలంగా ఉండేలా 100 అడుగుల రహదారిని ప్రతిపాదించారు. ప్రస్తుతం అక్కడ 40 అడుగుల రహదారి ఉంది. డ్రాఫ్ట్‌లో 80 అడుగులు చూపించి, మాస్టర్‌ప్లాన్‌లో 100 అడుగులుగా పేర్కొన్నారు. దీనికి అవసరమైన భూమిని కూడా ఓ రాజు గారి బంగ్లాకు నష్టం జరగకుండా రెండో వైపు సేకరించాలని నిర్ణయించారు. సిరిపురం జంక్షన్ సమీపాన నాటి వైసీపీ ఎంపీ నిర్మిస్తున్న భారీ అపార్టుమెంట్ కోసం ఆ మార్గాన్ని అక్కడ మాత్రమే 200 అడుగులు చూపించి, ఆ తరువాత 100 అడుగులకు కుదించేశారు. ఆ ప్రకారం ఆయన భవనం నిర్మించక ముందే రహదారి కోసం తన భూమి పోయిందని రూ.68 కోట్ల విలువైన టీడీఆర్ తీసుకున్నారు. సాగర్‌నగర్‌లో ఓ స్టార్ హోటల్ విషయంలోను ఈ విధంగానే మాస్టర్ ప్లాన్ రహదారిని అటు వైపు కాకుండా ఇటువైపు విస్తరించాలని నిర్ణయించారు. ఇలా ఎక్కడికక్కడ వారికి అనుకూలంగా మార్పులు చేసుకుంటూ పోయారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఆ మాస్టర్ ప్లాన్‌ను ఖరారు చేసి అమలు చేస్తున్నారు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం జరిగిన తప్పులను సరిదిద్ది, నష్టపోయిన వారికి మేలు చేయాలని యోచిస్తోంది.

గ్రేటర్‌లో కలకలం

... 3వ పేజీ తరువాయి

అనుకూలంగా వ్యవహరించారంటూ జీవీఎంసీ అధికారులు ఇప్పుడు బయటపడుతున్నారు. ఐఏఎస్ అధికారిగా హుందాతనాన్ని ప్రదర్శించాల్సిన ఆయన తన పోస్టును కాపాడుకోవాలనే లక్ష్యంగా వైసీపీ నేతలు మెప్పుపొందేందుకు తాపత్రయపడ్డారని విమర్శిస్తున్నారు. వైసీపీ నేతలకు చెందిన ప్రాజెక్టులతోపాటు వారు సిఫారసు చేసిన ప్రాజెక్టుల్లో లొసుగులు ఉన్నప్పటికీ, జీవీఎంసీకి పన్నుల రూపంలో రూ.కోట్లు చెల్లించాల్సి ఉంటుందని తెలిసినప్పటికీ ప్లాన్ దరఖాస్తులను తిరస్కరించకుండా తన లాగిన్‌లో రోజుల తరబడి పెండింగ్‌లో ఉంచేసుకున్నారని జనసేన, టీడీపీ నేతలు ఆరోపించిన విషయం తెలిసిందే. రోజుల తరబడి పెండింగ్‌లో ఉంచడంతో అవన్నీ డీమ్డ్ టు బి అప్రూవ్ అయిపోయాయని, ఆ విధంగా ఆయా ప్రాజెక్టులకు సాంకేతికంగా ఇబ్బందిలేకుండా సాయికాంత్‌వర్మ సహకరించారంటూ ఆధారాలతో సహా బయటపెట్టారు. దీంతో ఉలిక్కిపడిన సాయికాంత్‌వర్మ డీమ్డ్ టుబి అప్రూవల్ అయిన 16 ఫైళ్లను తిరిగి వెనక్కిపంపించాలంటూ ఆగమేఘాల మీద అమరావతిలోని డీటీసీపీకి లేఖ రాసి తెప్పించుకున్నారు. వాటికి సంబంధించి కొన్ని లొసుగులు ఉన్నందున వాటిని పరిష్కరించుకోవాలని, మరికొన్ని పత్రాలు సమర్పించాల్సి ఉన్నందున వాటిని సమర్పించాలంటూ షార్ట్ ఫాల్ రాసి ప్లాన్ దరఖాస్తులను వెనక్కి పంపించేశారు. ఆదేరోజు కమిషనర్ బదిలీ కావడం గమనార్హం.

విశ్వ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

మహారాణిపేట, జూలై 13: స్వర్ణ కారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ సమావేశ మందిరంలో నగర విశ్వ బ్రాహ్మణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వ బ్రహ్మణ కమిటీ తీసుకువచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి, నరసింహాచారి, మదుపాక రవి, బాబ్జీప్రసాద్, కొండబాబు, రవి ఉమామహేశ్వరరావు, స్వర్ణమాతా సేవా సంఘం, వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ సంఘం, శ్రీ గాయత్రీ యువజన సేవా సంఘం సభ్యులు, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

దుర్గాగణపతి ఆలయంలో అభివృద్ధి పనులు


భూమి పూజలో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

సీతంపేట, జూలై 13: సీతంపేట ప్రధాన రహదారిలోని దుర్గా గణపతి ఆలయంలో చేపడుతున్న నిర్మాణ పనులను ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శనివారం ప్రారంభించారు. 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవింద్ ఆధ్వర్యంలో ఆలయం సెల్లార్‌లో రూ.2 లక్షల నిధులతో స్టోర్‌రూమ్ నిర్మాణానికి ఈ సందర్భంగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీఎల్ సీజన్-3 విజేత వైజాగ్ వారియర్స్

ఫైనల్స్‌లో ఉత్తరాంధ్ర లయన్స్‌పై 87 పరుగుల తేడాతో ఘన విజయం

విశాఖపట్నం (స్పోర్ట్స్), జూలై 13: ఏపీఎల్ సీజన్-3 చాంపియన్ టైటిల్‌ను వైజాగ్ వారియర్స్ కైవసం చేసుకుంది. శనివారం ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో జరిగిన ఫైనల్స్‌లో వైజాగ్ వారియర్స్ 87 పరుగుల తేడాతో ఉత్తరాంధ్ర లయన్స్‌ను చిత్తు చేసి ట్రోఫీని చేజిక్కించుకున్నది. టాస్ గెలిచి వైజాగ్ వారియర్స్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించిన ఉత్తరాంధ్ర లయన్స్ తగిన మూల్యం చెల్లించుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన వైజాగ్ వారియర్స్‌లో ఓపెనర్ అశ్విన్ హెబ్బర్ చెలరేగాడు. కేవలం 56 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, నాలుగు సిక్సర్లతో అజేయ భారీ హాఫ్ సెంచరీ (91 నాటౌట్) సాధించాడు. మరో ఓపెనర్ మునిష్ వర్మ (37), కెప్టెన్ శ్రీకర్ భరత్ (21) రాణించడంతో వైజాగ్ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 189 పరుగులు చేసింది. ఉత్తరాంధ్ర బౌలర్లలో గిరిష్ వాసు (2/26), అయ్యప్ప (1/43), సిర్ల శ్రీనివాస్ (1/21) రాణించారు. లక్ష్య ఛేదనలో ఉత్తరాంధ్ర లయన్స్ 16.3 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌటై భారీ తేడాతో ఓటమి చవిచూపింది. కాగా ఈ టోర్నీలో నిలకడగా రాణించి 456 పరుగులు చేసిన అశ్విన్ హెబ్బర్ ఏపీఎల్ సీజన్-3 మ్యాన్ ఆఫ్ ద టోర్నీగా నిలిచాడు. టోర్నీ ముగింపులో ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ మాంచో ఫెరర్ విజేతలకు చాంపియన్ ట్రోఫీని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కార్యదర్శి గోపీనాథ రెడ్డి పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ పనులు పూర్తి చేయాలి


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మహారాణిపేట, జూలై 13: ఫిషింగ్ హార్బర్‌లో జరుగుతున్న ఆధునికీకరణ పనులను కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా శనివారం కలెక్టర్ ఫిషింగ్ హార్బర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఆధునిక వసతులతో కూడి న విక్రయ కేంద్రాలు, తాగునీరు, మురుగునీటి కాలువలు, కోల్డ్ స్టోరేజీ, చేపల వేలం కేంద్రాలు తదితర పనులను అధికారులతో కలసి పర్యవేక్షించారు. పలు అంశాలపై మార్గ దర్శకాలను జారీచేశారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఫిషింగ్ మా ర్కెట్‌లో తాగునీటి సదుపాయం, మురుగు కాలువలను మెరుగుపరచాలని కోరారు. హార్బర్‌లో వ్యర్థాలు లేకుండా చూడాలని ఆదేశించారు. చేపల వేలం కేంద్రాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీ సుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోర్టు అథారిటీ చీఫ్ ఇంజనీర్ వికాస్, మత్స్యశాఖ జేడీ విజయకృష్ణ, అధికారులు రవి, అరుణకుమార్, జేఈ విశ్వనాథ్, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

'చంద్రబాబును విమర్శించే స్థాయి అమర్‌కు లేదు'

డాబాగార్డెన్స్, జూలై 13: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు లేదని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబును పనితీరును విశ్వసించకుంటే ఉత్తరా ంధ్ర ప్రజలు ఆయనకు పట్టం కట్టేవారు కాదన్నారు. ఈ సమావేశంలో వసంతరావు, వెంకటేశ్వరరావు, ఉమాశంకర్, మురళి మనోహర్ పాల్గొన్నారు.



ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడిగా నారాయణ

అక్కయ్యపాలెం, జూలై 13 : ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా పోతుమహంతి నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రైల్వేన్యూకాలనీలోని ఓ హోటల్‌లో ఫెడరేషన్ సర్వసభ్య స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో నారాయణ ఎన్నికయ్యారు.

కోడి మెడ కొరికేసిన డ్యాన్సర్‌పై కేసు నమోదు

అనకాపల్లి టౌన్, జూలై 13: వేదికపై డ్యాన్స్ చేస్తూ అతి దారుణంగా కోడి మెడ కొరికిన వ్యక్తిపై అనకాపల్లి పట్టణ పోలీసులు కేసు నమోదుచేసిన విషయం ఆలస్యంగా తెలిసింది. డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమంలో చోటుచేసుకున్న ఈ సంఘటనపై క్రూయల్టీ రెస్పాన్స్ కో-ఆర్డినేటర్ సించాన సుబ్రహ్మణ్యన్ మెయిల్ ద్వారా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తాను ఇన్‌స్టాగ్రామ్‌లో చూసిన ఆ వీడియోను మెయిల్ ద్వారా ఎస్పీకి పంపించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ ఆఫ్ యానిమల్స్ యాక్టు కింద ఈ నెల ఆరో తేదీన పోలీసులు కేసు నమోదుచేశారు. ఈ సంఘటన అనకాపల్లిలో జరిగినట్టు ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. అది విష్ణు ఈవెంట్స్ కళాకారుల ప్రదర్శనగా వీడియో ఆధారంగా గుర్తించినట్టు పట్టణ పోలీసులు తెలిపారు. అయితే ఆ సంస్థ ఏ ప్రాంతానికి చెందినది, సంఘటన ఎక్కడ జరిగిందీ విచారణ జరుపుతున్నారు. కేసును ఎస్ఐ పీవీ రమణ దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ సభ్యుల చెంతకు యువతి

డాబాగార్డెన్స్, జూలై 13: పశ్చిమ బెంగాల్‌లోని రాయిగంజ్ తాలూకా, ఐతగార గ్రామానికి చెందిన సాయిబాను కాటన్ (22) అనే యువతిని ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు ఏయూటీడీ సెక్రటరీ వాసు తెలిపారు. ఆమె ఈనెల 8నఇళ్లు విడిచి వచ్చేయగా, స్థానిక రైల్వేపోలీసులు గుర్తించి టీఎస్సార్ కాంప్లెక్స్‌లోని ఏయూటీడీ మహిళా వసతి గృహంలో ఉంచామన్నారు. ఆమె సోదరుడు జహరుల్‌హక్‌ను విశాఖకు రప్పించి సాయిబానును శనివారం అప్పగించినట్టు వాసు పేర్కొన్నారు.

సాయి ధ్యాన మందిరంలో గురుపౌర్ణమి ఏర్పాట్లు

అక్కయ్యపాలెం, జూలై 13: గ్రేటర్ 42వ వార్డు రైల్వేన్యూకాలనీ ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయిధ్యానమందిరంలో ఈనెల 21 వతేదీన గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు తెలిపారు. ధ్యానమందిరంలో శనివారం ఈ మేరకు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబాకు క్షీరాభిషేకాలు, సుగంధ ద్రవ్యాల అభిషేకాలు భక్తులు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమమంలో వి డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్, కేఎంకే రమేష్, ఆడిటర్స్ కె.నారాయణ, బుకారి మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజును సత్కరించిన గవర్నర్


పుష్పగుచ్ఛమిస్తున్న గవర్నర్ హరిబాబు

విశాఖపట్నం, జూలై 13: విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించిన పి.విష్ణుకుమార్‌రాజును మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు శనివారం తన నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి సుహాసినీ ఆనంద్ పాల్గొన్నారు.

27వ వార్డులో పర్యటన


సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్

అక్కయ్యపాలెం, జూలై 13 : గ్రేటర్ 27వ వార్డులో కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జితో కలిసి జీవీఎంసీ ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, నీటి సరఫరా శాఖాధికారులు శనివారం పర్యటించారు. దొండపర్తి, నెహ్రూ బజార్ తదితర ప్రాంతాల్లో సమస్యలను గుర్తించారు. తొలుత దొండపర్తిలో శిథిల మీ సేవ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ చెత్తా చెదారాలతో పేరుకుపోవడంతో పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. డీఈఈ శ్రీనివాసరాజు, ఏఎం హెచ్‌వో ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, వార్డు టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అల్లూరి సత్యానారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, పాల్గొన్నారు.



ఏయూలో అక్రమాలపై విచారణకు మీనమేషాలు

... 3వ పేజీ తరువాయి

లేకున్నా గైడ్‌గా ఎలా నియమిస్తారని చాలామంది ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' ప్రచురిస్తే, టీడీఆర్ హబ్ డీన్ జేమ్స్ స్టీఫెన్ ఆమె నియామకాన్ని సమర్థిస్తూ ప్రకటన ఇచ్చారు. ప్రొసీజర్ ప్రకారమే నియమించామని చెబుతున్నారు. అది అవాస్తవమని, నిబంధనలు తుంగలో తొక్కి ఆమెకు అక్కడ అగ్రాసనం వేశారని అంతా కోడై కూస్తున్నా యూనివర్సిటీ తరఫున ఎవరూ స్పందించడం లేదు. దానిపై విచారణ చేస్తామని గానీ, ఆమెను తొలగిస్తామని గానీ అధికారికంగా ఎవరూ చెప్పడం లేదు. ఇప్పటికీ యూనివర్సిటీ ప్రసాదరెడ్డి కనుసన్నల్లోనే నడుస్తోందని చెప్పడానికి ఇదే పెద్ద ఉదాహరణ. విశాఖపట్నంలో గల తెలుగుదేశం నాయకులు... ఇక్కడి పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వర్సిటీని గాడిలో పెట్టే వారికి బాధ్యతలు అప్పగించేలా కృషిచేయాల్సి ఉంది. ఇదిలావుండగా ఇన్‌చార్జి వీసీగా ఐఏఎస్ అధికారిని నియమిస్తారనే ప్రచారం జరుగుతోంది. అలాకాకుండా సీనియర్ ప్రొఫెసర్‌కే ఆ బాధ్యతలు ఇస్తే ప్రక్షాళన చేయవచ్చునంటున్నారు.

ఖజానా కార్యాలయం ప్రక్షాళన

... 3వ పేజీ తరువాయి

బదిలీ చేయాలని యోచిస్తున్నారు. అదేవిధంగా సంఘ బాధ్యులమని చెబుతూ విశాఖలో ఉన్న వారిని బయటకు పంపాలని నిర్ణయించారు. అందరినీ ఒకేసారి కాకుండా విడతలు వారీగా పంపాలని నిర్ణయించినట్టు తెలిసింది. కార్యాలయంలో ఎక్కువ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక అధికారిని విశాఖ నుంచి బదిలీ చేయాలని ఉన్నతాధికారులు యోచిస్తున్నట్టు సమాచారం. త్వరలో జరగనున్న సాధారణ బదిలీల సమయంలో సాగనంపాలా? లేదా ముందుగానే పంపించాలా...అన్నదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మరో అధికారికి కార్యాలయంలో కీలక బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నారు. కాగా మూడు నెలల క్రితం సెలవుపై వెళ్లిన ఇద్దరు ఉద్యోగులను వెనక్కి పిలిపించారు. కార్యాలయంలో ఎక్కువ బాధ్యతలు ఉన్న సిబ్బంది నుంచి కొన్ని శాఖలు సెలవు నుంచి వెనక్కి వచ్చిన ఉద్యోగులకు అప్పగించారు. ఇదిలావుండగా ఇప్పటికీ కొందరు సిబ్బంది చేతివాటం చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.



CLASSIFIEDS

ASTROLOGY

★ ICAS వైజాగ్ * జ్యోతిష్యం * వాస్తు * హస్తరేఖ సర్టిఫైడ్ డిప్లొమా కోర్సులు * ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ * అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో @ గాయత్రి కాలేజ్, ద్వారకానగర్ & @ అమర్ కాన్సెప్ట్ స్కూల్ NAD కొత్తరోడ్. J. శ్రీనివాస్. ✆ 9966666659, 9441389808. www.icasindia.org AJV_192562

CHANGE OF NAME

★ I, SAKSHI NILESH AGRAWAL (New Name), W/o. Nilesh Agrawal, previously called SASKHI AGRAWAL (Old Name), resident of 7-5-84/35, F.No.301, 302, Jasti Square Apartments, Beach Road, Pandurangapuram, Visakhapatnam-530003, Andhra Pradesh. Now changed my name from SAKSHI AGRAWAL (Old Name) to SAKSHI NILESH AGRAWAL (New Name). Henceforth I will be called as SAKSHI NILESH AGRAWAL (New Name) for all purpose. AJV_192456

CHANGE OF NAME

★ I, PACHIMALA VENKATA LAKSHMI (Old Name), W/o. Chinta Bujji Babu, resident of 6-103, Nagullanka, P.Gannavaram, Dr. B.R. Ambedkar Konaseema. Change my name from PACHIMALA VENKATA LAKSHMI (Old Name) to CHINTA VENKATA LAKSHMI (New Name) henceforth I am being called as CHINTA VENKATA LAKSHMI (New Name), W/o. Chinta Bujji Babu for all purposes. AJV_192457

CHANGE OF NAME

★ I, PEDAPATI SRINIVAS RAO (Old Name), S/o. Pedapati Mohana Rao, resident of 2-241, Chintalamori, Podutota, Malikipuram, East Godavari. Change my name from PEDAPATI SRINIVAS RAO (Old Name) to PEDAPATI SRINIVASA RAO (New Name) henceforth I am being called as PEDAPATI SRINIVASA RAO (New Name), S/o. Pedapati Mohana Rao for all purposes. AJV_192458

CHANGE OF NAME

★ I, PEDAPATI SANGETA (Old Name), W/o. Pedapati Srinivasa Rao, resident of 2-241, Chintalamori, Podutota, Malikipuram, East Godavari. Change my name from PEDAPATI SANGETA (Old Name) to PEDAPATI SANGEETHA (New Name) henceforth I am being called as PEDAPATI SANGEETHA (New Name), W/o. Pedapati Srinivasa Rao for all purposes. AJV_192459

CHANGE OF NAME

★ I, PEDAPATI SRINVVAS RAO (Old Name), S/o. Pedapati Mohana Rao, resident of 2-241, Chintalamori, Podutota, Malikipuram, East Godavari. Change my name from PEDAPATI SRINVVAS RAO (Old Name) to PEDAPATI SRINIVASA RAO (New Name) henceforth I am being called as PEDAPATI SRINIVASA RAO (New Name), S/o. Pedapati Mohana Rao for all purposes. AJV_192460

FINANCE

రిటైర్డ్ పెన్షనర్స్ బుక్‌లుపైన, Govt. ఉద్యోగస్తులకు పేస్లిప్‌పైన సులభమైన పద్ధతిలో ఫైనాన్స్ మరియు అన్ని తరగతుల వారికి డాక్యుమెంట్స్‌పైన తనఖా Pvt ఫైనాన్స్ 10లక్షలు లోపు ఇవ్వబడును. సిబిల్ చూడబడదు సెల్: 9666547338 AJD_186716

WANTED

★ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ వైజాగ్ కొరకు అనుభవం కలిగిన ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 20,000/- సంప్ర: 9492173888 AJH-14305

MIXED REALITY BAT కు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను

ప్రముఖ META SHOT కంపెనీ (MIXED REALITY BAT) కు A.P.లోని అన్ని జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. సం.ప్ర. సెల్: 70321 74231, 80964 90964 AJR-2674

REAL ESTATE

FLATS FOR SALE

★ 100% Vastu Compliant, East Facing, 950 sft, Pendurthi. Just 1 km from National Highway. Contact: 9703218377 AJV_192455

★ Gated Community Premium Deluxe Flats Ready to occupy 2 BHK 1250 sft. & 3 BHK 1512 sft. E/F No GST @ Madhurawada. Ph: 70134 09070, 93229 95678 AJV_183186

★ RERA Approved 2 BHK 1080sft. North-South facing Flats near PM Palem Last Bus Stop, Madhurawada. Ph: 99491 74550 AJV_183185

★ 1050 sft. North Facing with Car Parking, Lift @ Arilova, Near TIC Point. Contact: 7893944779, 9848549791 AJV_192956

PLOT FOR SALE

★ చినముషిడివాడ శారదాపీఠం దగ్గర సాయినగర్‌లో 167 చ॥గ॥ N/F బిట్టు & చినముషిడివాడ శారదాపీఠం దగ్గర 210 గ॥ 3 BHK G+3 లిఫ్ట్ / గ్రూప్ హౌస్ అమ్మకం. సంప్ర॥ 9160065707, 6302092839 AJV_192559

★ SPOT REGISTRATION VMRDA & RERA Approved Plots Sale @ Kothavalasa, Bhogapuram, Atchutapuram with all amenities. Ph: 9949233989 AJV_192957

★ Vuda 538 sq.yds (269x2) West Facing, 50 ft. Road, Padmavati Nagar, Walkable to Vepagunta to Simhachalam 200 ft. BRTS Road. Cont.: 8309494629, 9885180930 AJV_183400

» VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న, కంచికచర్ల శ్రీ గంధం, ఎర్రచందనం మొక్కలతో చ.గ. 1,900/- నుండి 18,500/- ఇళ్ళ ప్లాట్స్, ఫామ్ హౌస్ ప్లాట్ సెంట్ 1,90,000/- సంప్ర : 63028 55524. AJB_41

» VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్ చ.గ. 1,900/- నుండి 18,500/- సంప్ర : 73373 11924 AJB_32

HOUSE FOR SALE

★ అగనంపూడి, దొంకాడ, BC కోలనీ నందు 146 గ॥లలో రెండు పోర్షన్ల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9010033886, 9010044995 AJV_192565

LAND FOR SALE

★ అనకాపల్లికి 40 కి.మీ. దూరంలో 19 ఎకరాలు పామాయిల్ & 11 ఎకరాలు జీడి, టేకు మొక్కలు 3 బోర్లు, విడివిడిగా 4 ఎకరాలు లేదా 5 ఎకరాలు అమ్మకమునకు కలదు. సెల్: 8074144882. AJV_192566

★ 2 ఎకరాల మామిడితోట పూర్తి ఫెన్సింగ్ / గేట్ బోర్‌వెల్ మోటార్‌తో 40 మామిడి చెట్లు, 15 నుండి 20 సం. వయస్సు గల 900 టేకు చెట్లు & డెయిరీ ఫామ్ 900 Sft. షెడ్ @ 1.80 లక్షలకు అమ్మకం. ఫోన్ : 98483 72035. AJV_192558

ADMISSIONS

★ వేదవరంలో పారా మెడికల్ 2 సం॥ డిప్లొమా కోర్సులు D.M.L.T., D.M.S.T., D.M.I.T., D.M.P.H.A. (M) ఇంటర్ పాసైన వారు అడ్మిషన్ కొరకు. మదర్‌థెరెసా ఇన్‌స్టిట్యూట్, సెల్: 8019512349 AJV_192560

★ Degree, B.Tech., MBA, Diploma, B.Ed., Medical మరియు ఇతర కోర్సులలో అడ్మిషన్స్. పాస్ గ్యారంటీ కలదు. రెగ్యులర్ మరియు డిస్టెన్స్ మోడ్. సంప్ర॥ 7997296796 AJV_192568

HOME TUITIONS

★ S.S. HOME TUITIONS. KG to PG, SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, +1, +2), Diploma & B.Tech (All Bran). Want M/F. Cont.: 7799885853, 8309358985 AJV_192989

SITUATION VACANT

WANTED

★ Adms Electrical Vehicle మార్కెటింగ్ చేయుటకు (MLM Leaders, LIC, Agrigold) టీం లీడర్స్ కావలెను. జీతం : 20 వేలు + ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥ 8897221102, 7989477088 AJV_192557

★ వారాహి పోర్టల్ క్వాలిటీ, ప్రస్తుత మార్కెట్‌లో అత్యంత ఆదరణ పొందుతున్న పోర్టల్ క్వాలిటీ ప్రమోషన్ కొరకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. గర్ల్స్‌కాని లేడీస్, లొకేషన్ ఐటీఐ కాలేజ్ ఎదురుగా, అనకాపల్లి రోడ్, పెందుర్తి, వైజాగ్. సంప్ర॥ 7013220262 AJV_192889

★ విశాఖపట్నం / అనకాపల్లి జిల్లాల్లో హిమాలయ క్వాలిటీ స్వీట్స్ వారి స్వచ్ఛమైన నేతి, డ్రై ఫ్రూట్స్ మరియు హల్వా బెల్ట్ డోర్ డెలివరీ పని చేయుటకు 24 మంది యువతీ, యువకులు కావలెను. జీతం: 18,000/-. సెల్: 7731836996 AJV_192564

WANTED TEACHERS

★ Wanted Teachers Higher English and Social Teachers for School in Pendurthi. Contact : 9494633698. AJV_192567

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact : 9963231176 9966165093



వామనావతారంలో జగన్నాథుడు

భీమునిపట్నం,జూలై 12 : పట్టణంలోని ఇంద్రద్యుమ్న మందిరంలో జరుగుతున్న జగన్నాథ రథోత్సవాల్లో భాగంగా స్వామివారు వామనావతారంలో భక్తులకు శనివారం దర్శనమిచ్చారు. ఈమేరకు ఉదయం ఆలయ అర్చకుడు రొంపిచర్ల కృష్ణమాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు.సాయంత్రం మందిరంలో వామనావతారం విశిష్టతపై పండితులు ప్రవచనాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా అప్పన్నకు ఆర్జిత సేవలు



ఉత్సవమూర్తి గోవిందరాజస్వామికి గరుడ సేవ

సింహాచలం,జూలై 13 : వరాహలక్ష్మీనృసింహస్వామికి పలు ఆర్జిత సేవలను శనివారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు.భక్తుల గోత్రనామాలతో సంకల్పించిన అర్చకులు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం నృసింహ సహస్రనామావళి పఠిస్తూ ప్రతి నామానికి తులసీ దళాలతో అర్చన చేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని రజిత గరుడ వాహనంపై అధిష్టింపజేసి, నృసింహ అష్టోత్తర శతనామావళితో పూజలు జరిపారు. ఉదయం 9.30 గంటలకు ఆర్జిత నిత్య కల్యాణం వైభవంగా నిర్వహించారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

స్పీకర్ అయ్యన్నకు సత్కారం



స్పీకర్ అయ్యన్నపాత్రుడుని సత్కరిస్తున్న పట్టాభిరామ్ కుటుంబ సభ్యులు

పెదవాల్తేరు, జూలై 13 : నగరంలోని ఉషోదయ వద్ద ఉంటున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్ నివాసానికి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం వచ్చారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ దంపతులు అయ్యన్నకు ఘన స్వాగతం పలికి, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టాభి రామ్ కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **భారతీయుడు-2:** జగదాంబ, శారద, మెలోడి, రమాదేవి, సంగం, వెంకటేశ్వర-1, కిన్నెర, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక) శ్రీకన్య సినీపోలీస్ (మధురవాడ), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్-1 (పెందుర్తి),

● **కల్కి:** శరత్, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), శ్రీకన్య, గణేష్, సప్తగిరి (తగరపువలస)

● **సారంగదరియా :** శ్రీవెంకటేశ్వర, శ్రీ నరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 37,టమాటా 48, వంకాయలు (తెలుపు) 34, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 26, పచ్చిమిర్చి 70, కాకరకాయలు 40, బీరకాయలు 30, ఆనపకాయలు 14, కాలీఫ్లవర్ 42, క్యాబేజ్ 32, క్యారెట్ 30, దొండకాయలు 30, బంగాళా దుంపలు 32, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 120, అల్లం (పాతది) 140, బరబటి 32, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 75, గోరుచిక్కుడు 50, దోస కాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 100, పొటల్స్ 40, కీరదోస 32, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 38, చిలగడదుంపలు 36, కంద 60, దేముడు చిక్కుడు 84, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 34, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 28, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	575
విజయనగరం	579
శ్రీకాకుళం	579

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 95
ఫారం ధర	-- 115
విత్ స్కిన్	-- 200
స్కిన్‌లెస్	-- 210

మరికొన్ని సిటీ వార్తలు పేజీ 10 లో..



రోడ్డు పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్



స్థానికుల అభ్యర్థన మేరకు తిరువీధి మార్గంపై చర్చిస్తున్న అధికారులు

గిరి ప్రదక్షిణలోగా బీఆర్‌టీఎస్ పనులు పూర్తి

- రోడ్డు నిర్మాణం వేగవంతం చేయండి
- జీవీఎంసీ అధికారులకు కలెక్టర్ ఆదేశం

సింహాచలం, జూలై 13 : ఈనెల 20న జరిగే సింహగిరి ప్రదక్షిణ ఉత్సవానికి ముందే బీఆర్‌టీఎస్ సింహాచలం కారిడార్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ హరేంధిర్ ప్రసాద్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన గోశాల కూడలి నుంచి అడివివరం కూడలి వరకు జరుగుతున్న గిరి ప్రదక్షిణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉత్సవానికి లక్షలాదిగా భక్తులు తరలివస్తారని, ముందుగానే బీఆర్‌టీఎస్ రహదారి పనులు పూర్తి కావాలన్నారు. రహదారితో పాటు అవసరమైన విద్యుత్ దీపాలను సిద్ధం చేయాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మార్గం పొడవునా తాగునీరు, మరుగుదొడ్లు వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. కొండదిగువ తొలిపావంచా వద్ద కొబ్బరికాయులు కొట్టేందుకు చేస్తున్న ఏర్పాట్లను దేవస్థానం అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు, క్యూలైన్ ఏర్పాటు చేయాలని ఈఓ శ్రీనివాసమూర్తిని ఆదేశించారు. ఉత్సవం నిర్వహణపై త్వరలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని, ఆలోగా పెండింగ్ పనులను పూర్తిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ చీఫ్ ఇంజినీర్ రవి కృష్ణరాజు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్, ఎస్ఈ వినయ్ కుమార్, దేవస్థానం ఈఈలు డిజి శ్రీనివాసరాజు, బి. రాంబాబు, డీఈఈలు రామరాజు (హరి), నాగేశ్వరరావు, జోన్-8 కమిషనర్ హైమావతి పాల్గొన్నారు.

తిరువీధి మార్గాలు పరిశీలన

వరాహలక్ష్మీనృసింహస్వామి వార్షికోత్సవాల సందర్భంగా ఏటా నాలుగు సార్లు కొండదిగువ గ్రామంలో జరిగే తిరువీధి మార్గాన్ని కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి శని వారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు ఇటీవల జీవీఎంసీ అధికారులు చేపట్టిన బీఆర్‌టీఎస్ రోడ్డు నిర్మాణం వల్ల తిరువీధి మార్గాలకు ఇబ్బందికరంగా తయారైన అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు దీంతో తిరువీధి మార్గంలో ప్రధానమైన కుమ్మరి వీధి కూడలిని కలెక్టర్ స్వయంగా పరిశీలించి, గ్రామంలో జరిగే తిరువీధి ఉత్సవానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా దేవస్థానం అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ దృష్టికి టీడీఆర్‌ల మధ్య వ్యత్యాసం

బీఆర్‌టీఎస్ కారిడార్ నిర్వాసితులకు అందజేసే టీడీఆర్‌ల మధ్య వ్యత్యాసం ఉన్న విషయాన్ని వార్డుకు చెందిన దాములోతు ప్రవీణ్‌చంద్ర, తదితరులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. గిరి ప్రదక్షిణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్‌ను వారు కుమ్మరివీధి సమీపంలో కలిసారు. నిర్వాసితులకు ఇచ్చే టీడీఆర్ విలువలు వేర్వేరుగా ఉన్నాయని, అలా కాకుండా అందరికీ ఒకే విధమైన టీడీఆర్‌లను జారీ చేయాలని కోరారు.

సామాజిక సేవలో 'సన్' కృషి అభినందనీయం : గంటా



రమణమూర్తికి కేక్ తినిపిస్తున్న గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, జూలై 13 : సామాజిక సేవ, యువతలో జాతీయ భావాన్ని పెంపొందించడంలో స్టూడెంట్స్ యునైటెడ్ నెట్ వర్క్ (సన్) చేస్తున్న కృషి అభినందనీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలో జరిగిన సన్ వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, వారిలో జాతీయ భావం పెంపొందించడానికి చేసిన కార్యక్రమాలు అమోఘమన్నారు. ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయాలను సమాజంలోకి తీసుకువెళ్లడంలో సన్ విజయవంతమైందన్నారు. కార్యక్రమంలో సన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేటి బసవ కృష్ణమూర్తి, సభ్యులు మొహమ్మద్ ఇసాక్, సుజా ఉద్దీన్, అన్సారీ, కర్రి నరేష్, పీవీకే కుమార్, సుధాకర్ పట్నాయక్, సంగా శ్రీవిద్య, అనిత, ఫణి పాల్గొన్నారు.

నేడు గాజువాక, దక్షిణ ఎమ్మెల్యేలకు సన్మానం



సమావేశంలో పాల్గొన్న యాదవ సంఘం నాయకులు

మద్దిలపాలెం, జూలై 13 : సిరిపురంలోని గురజాడ కళాక్షేత్రంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను ఆదివారం సన్మానించనున్నట్టు జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఒమ్మి సన్యాసిరావు తెలిపారు. శనివారం ఆయన శివాజీపాలెంలోని సవేరా ఫంక్షన్ హాల్లో విలేకరులతో మాట్లాడారు. సాయంత్రం 5 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి యాదవులంతా తరలిరావాలని కోరారు. టీడీపీ విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఇద్దరు యాదవ ఎమ్మెల్యేలు ఎన్నికల్లో భారీ విజయం సాధించడం ఇదే మొదటిసారన్నారు. వారిని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సన్మానించనున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు సారిపల్లి కృష్ణ, డొక్కర శ్రీనివాసరావు, కుప్పిలి అప్పలకొండ, నమ్మి వెంకటరమణ, మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ పేరిట అన్నదానం

ఆనందపురం, జూలై 13 : మండలంలోని వెల్లంకి గ్రామంలో డొక్కా సీతమ్మ పేరిట శనివారం అన్నదానం నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిఠాపురంలో ఘన విజయం సాధించడంతో పంచాయతీకి చెందిన ఆ పార్టీ నాయకుడు గొలగాని గోవింద (బాలు) ఆధ్వర్యంలో జన సైనికుల ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి పంచకర్ల సందీప్ మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు డొక్కా సీతమ్మ పేరుతో పలుచోట్ల అన్నదానాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రామానాయుడు, మండల అధ్యక్షుడు అప్పలరాజు, నాయకులు సర్దార్ రెడ్డి, సాయి, అఖీరా, ఉప్పాడ కల్యాణ్, గంగరాజు, తోనంగి రమణ, శేఖర్, శ్రీను, బి. కృష్ణ, కేశవ, నవీన్, జగదీష్, బంగారి పాల్గొన్నారు.

న్యాయ విద్యలో సమూల మార్పులు

ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మథరావు



హైకోర్టు జడ్జి మన్మథరావును సత్కరిస్తున్న వీసీ సూర్యప్రకాశరావు

సబ్బవరం, జూలై 13 : జాతీయ స్థాయిలో న్యాయ విశ్వవిద్యాలయాల స్థాపనతో న్యాయ విద్యలో సమూల మార్పులు చోటుచేసుకున్నాయని, న్యాయాన్ని అధ్యయనం చేసే విధానం మారిందని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. మన్మథరావు అన్నారు. సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయంలో మొదటి సంవత్సరం ప్రవేశం పొందిన విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. న్యాయ విద్యను పూర్తి చేసివారికి అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. మీడియేషన్, ఆర్బిట్రేషన్, మారిటైం, ఇంటిలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్‌ల్లో వివిధ కార్పొరేట్ సంస్థల ద్వారా అనేక అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో అనేకమంది న్యాయ విద్య పట్ల ఆకర్షితులవుతున్నారన్నారు. వర్సిటీలు కూడా అంతే ప్రాధాన్యతతో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు. దేశంలో న్యాయ నిపుణుల అవసరం ఎంతో ఉందన్నారు. గ్రాడ్యుయేషన్ తరువాత ఎక్కువ మంది లైటిగేషన్ వైపు కాకుండా కార్పొరేట్ రంగాల వైపు వెళుతున్నారని, అందువల్ల క్షేత్ర స్థాయిలో న్యాయ నిపుణుల కొరత వస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువ మంది లా స్కూల్ నుంచి న్యాయమూర్తులుగా ఎంపిక అవుతున్నారన్నారు. అందువల్ల వారికి కోర్టు ప్రొసీజర్ మీద అవగాహన తక్కువగా ఉంటుందన్నారు. న్యాయ విద్యార్థులు ఒక సోషల్ ఇంజనీర్‌లా తయారవ్వాలని ఆకాంక్షిస్తూ నూతనంగా చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వీసీ ప్రొఫెసర్ సూర్యప్రకాశరావు మాట్లాడుతూ.. న్యాయ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం హైకోర్టు జడ్జి మన్మథరావును వీసీ సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ నందిని సీపీ, అకాడమిక్ డీన్ సోమా భట్టా చార్య, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాలువలపై పలకలతో ఇబ్బందులు



మెయిన్ రోడ్‌లో పూడికతో ఉన్న కాలువ

భీమునిపట్నం, జూలై 13 : పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ఇరు వైపులా ఉన్న కాలువలను దుకాణదారులు సిమెంట్ పలకలతో మూసి వేయడంతో పూడికతీతలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నెహ్రూ రోడ్,గంట స్తంభం నుంచి బస్‌స్టాండ్ వరకూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో కాలువల్లో మురుగునీరు ముందుకు వెళ్లక వర్షాల సమయంలో రోడ్ల మీదకు వస్తోంది. అలాగే కాలువలు పూడికలతో నిండిపోతున్నాయి. పారిశుద్ధ్య కార్మికులు పూడిక తీయడానికి కూడా అవకాశం ఉండడం లేదు. ఫలితంగా దోమల వ్యాప్తి అధికమై మలేరియా, అతిసార, డెంగ్యూ వంటి జ్వరాలు ప్రబలవుతున్నాయి. దుకాణదారులు కనీసం మ్యాన్‌హోల్స్ కూడా ఉంచకుండా వారికి సదుపాయంగా మెట్లు నిర్మించుకోవడం, కాలువలో దుర్వాసన రాకుండా మూసివేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.





హనుమాన్ చాలీసా పఠిస్తున్న పండితులు, హాజరైన భక్తులు

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా

సిరిపురం, జూలై 13 : సిరిపురంలో ఉన్న గురజాడ కళాక్షేత్రంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి201 ఆధ్వర్యంలో సహస్రగళ హనుమాన్ చాలీసా శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ఇంటర్నేషనల్ కోశాధికారి సిద్ధ సూర్యప్రకాష్ మాట్లాడుతూ లోక కల్యాణార్థం, గిన్నిస్ బుక్‌లో రికార్డు కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. తమ సంస్థ పలు సేవా కార్యక్రమాలతో పాటు ఎన్నో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చేపడుతుందని కొనియాడారు. కార్యక్రమంలో జనసేన 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు, గౌరవ అతిథి ఏవీఎస్ఎన్ గుప్తా, మద్ది జగన్‌మోహన్, కె. కామేశ్వరరావు, కె. ప్రభాకర్, రవి కుమార్, ఎ. సునీతదేవి, నూకరాజు, వి. మధుసూదనరావు, కె. మోహన్‌లక్ష్మీ, కె. యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములు ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు చెక్ పెట్టాలి

విదసం ఐక్యవేదిక రాష్ట్ర సమితి సమన్వయకర్త బూసి వెంకటరావు

సీతమ్మధార, జూలై 13 : వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 596 సవరణతో ఎస్సీలకు చెందిన అసైన్డ్ ఫ్రీ హోల్డ్ భూముల ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు చెక్ పెట్టాలని విదసం ఐక్యవేదిక రాష్ట్ర సమితి సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. రామాటాకీస్ రోడ్డులోని అంబేడ్కర్ భవన్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్రీ హోల్డ్ చేసిన అసైన్డ్ భూములు కొనుగోలులో జరుగుతున్న అక్రమాలను అడ్డుకట్టకు అసైన్డ్ భూముల క్రయ, విక్రయాలు ఎస్సీల నుంచి ఎస్సీలకు, బీసీల నుంచి బీసీలకు మధ్యనే జరిగేలా షరతులతో జీవో సవరణ చేయాలని కోరారు. 35/2023 అసైన్డ్ చట్ట సవరణ జీవో రాక ముందే మాజీ సీఎస్ జవహర్‌రెడ్డి, వైసీపీ నాయకులు రైతులను మభ్యపెట్టి ముందస్తు ఒప్పందాలతో బినామీలు, దళారుల ద్వారా వందల ఎకరాల అసైన్డ్ భూములు అక్రమంగా కొనుగోలు చేసి ఇన్‌సైడ్ ట్రేడింగ్ పాల్పడినట్టు ఆయన ఆరోపించారు. ఇది అధికార రహస్య చట్టం ఉల్లంఘన కింద నేరమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 34 వేల ఎకరాల అసైన్డ్ భూములు రిజిస్ట్రేషన్లు కాగా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో 2 వేల ఎకరాల వరకు రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. 596 జీవో వచ్చిన నెల రోజుల వ్యవధిలో వేలాది ఎకరాల రిజిస్ట్రేషన్లపై అసైన్డ్‌దారుల నిజ జాబితాపై క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కోరారు. నిజమైన హక్కుదారుల వివరాలు వెబ్ ల్యాండ్‌లో నమోదు కాకుండా కలెక్టర్ ఆదేశాలతో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి వైసీపీ నేతలు భారీ కుంభకోణానికి పాల్పడ్డారన్నారు. వైసీపీ హయాంలో కొంతమంది పెద్దలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని దళిత అసైన్డ్ రైతులకు ఫ్రీ హోల్డ్‌కు ముందు రూ.2 లక్షల చొప్పున చేతికి ఇచ్చి ఎకరా రెండు మూడు కోట్ల విలువైన భూములను రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షలకే కాజేశారన్నారు.

దివ్యాంగులను ఆదుకుంటాం

- మిజోరం గవర్నర్ డాక్టర్ కె. హరిబాబు



దివ్యాంగుడితో మాట్లాడుతున్న గవర్నర్ హరిబాబు

వెంకోజీపాలెం, జూలై 13 : దివ్యాంగులకు చట్ట ప్రకారం ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేసి ఆదుకుంటామని మిజోరం గవర్నర్ డాక్టర్ కె.హరిబాబు హామీ ఇచ్చారు. శనివారం ఏయూ హిందీ విభాగానికి వచ్చిన ఆయన్ను దివ్యాంగులు కలిసి తమ సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాట్లాడుతూ సెంట్రల్ ట్రైబుల్ యూనివర్సిటీ, పెట్రోలియం వర్సిటీ, మ్యారిటైం యూనివర్సిటీ, ఐఐఎం విశాఖలో నాన్ టీచింగ్ పోస్టుల్లో లోకల్ వారికి అవకాశం కల్పించాలని కోరారు.అలాగే రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలు దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేయడం వల్ల నష్టం జరుగుతుందని తెలిపారు. వీటిపై స్పందించిన గవర్నర్ ఏయూ సమస్యలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. కేంద్ర పరిధిలో ఉన్న వాటిని దశల వారీగా పరిష్కరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ మీనన్, డాక్టర్ దాస్, డాక్టర్ సూరి, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు కుంగిపోతున్న రెల్లిపేట రోడ్డు



వర్షాలకు గండి కొట్టిన రోడ్డు

పద్మనాభం, జూలై 13 : మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ శివారు రెల్లిపేట రోడ్డు వర్షాలకు గండి కొట్టడంతో సానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రెడ్డిపల్లి-కోరాడ రోడ్డులో చెరువు గట్టు నుంచి రెల్లిపేటకు రోడ్డు నిర్మించారు.ఈ రోడ్డులో కొంతభాగం మెటలు, మరికొంత భాగం సీసీ రోడ్డు వేశారు. చెరువు గట్టు మీదుగా రోడ్డు నిర్మించిన అధికారులు రక్షణ గోడ నిర్మించడంలో నిర్లక్ష్యం వహించారు. దీంతో వర్షాలకు ఈ రోడ్డు కుంగిపోతోంది. సీసీ రోడ్డు సైతం బీటలు వారుతోంది. ఒకచోట ఏకంగా గండి కొట్టింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టడంతో పాటు రక్షణ గోడ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

భీమిలిలో పందుల స్వైరవిహారం



బీసీ వసతి గృహం వద్ద పందుల సంచారం

భీమునిపట్నం, జూలై 13 : పట్టణంలో పందుల సంచారం ఎక్కువైంది. ఎక్కడికక్కడే గుంపు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. వర్షాలు విస్తారంగా పడుతుండడంతో వీటి వల్ల పారిశుధ్య లోపం తలెత్తి, వ్యాధుల భయం పొంచి ఉంది. రాత్రి వేళల్లో పందులు ఒకేసారి పట్టణంలోకి వస్తున్నాయి. బీచ్‌రోడ్‌లో వీటి సంచారం అధికంగా ఉంది. ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ వద్ద, ఆ ఎదురుగా వున్న సాంఘిక సంక్షేమ, బీసీ వసతి గృహాలు, యాతకుమ్మరిపాలెం వెళ్లే దారిలో గుంపు గుంపులుగా కనిపిస్తున్నాయి. డయేరియా, అతిసార, డెంగ్యూ వంటి జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెబుతున్నా.. పందుల విషయంలో తగిన చర్యలు తీసుకోడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ఆనందపురం, జూలై 13 : అగ్ని ప్రమాదాల నివారణ గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని ఎస్‌టీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరరావు అన్నారు. శనివారం ఆయన వెల్లంకి పంచాయతీ బొడ్డపాలెం వైజాగ్ ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్లైవుడ్ కంపెనీలో కార్మికులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు, తుపాన్లు, వరదలు వచ్చినప్పుడు వాటి నుంచి ఏవిధంగా రక్షణ పొందాలో వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ మణికంఠ, కంపెనీ ఉద్యోగులు చంద్రశేఖర్, సత్యం, ఏఎస్ఓ శ్రీనివాసరావు, వీఆర్ఓ అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో ఉచిత వైద్య శిబిరం

ఆనందపురం, జూలై 13 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆనందపురం పీహెచ్‌సీ వైద్యాధికారి పి. సాంబమూర్తి అన్నారు. శనివారం ఇచ్ఛాపురం గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వ్యాప్తి వల్ల మలేరియా, డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని,నీటి నిల్వలు లేకుండా చూడడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని తెలిపారు. అనంతరం సిబ్బంది 30 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కృష్ణమోహన్, పార్వతమ్మ, తారకేష్, స్వర్ణలత, మెట్టదేవి, ఆశ కార్యకర్త దేముడమ్మ పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు అందజేత

ఆరిలోవ, జూలై 13 : ముడసర్లోవ సమీపంలోని రాధాకృష్ణనగర్‌లో నివాసం ఉంటున్న నిరు పేద పండా నాగమణి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండడంతో రవీంద్ర నగర్‌కు చెందిన సేవాస్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ సభ్యులు శనివారం నిత్యావసర సరకులు అందజేశారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు సభ్యులు ఆమె ఇంటిక వెళ్లి 25 కిలోల బియ్యం, కిరాణా సామగ్రి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షుడు ఒమ్మి అప్పలరాజు, సభ్యులు ప్రకాష్ పాత్రుడు, పద్మజ, నందు, నానాజీ, గోవింద్, పోలారావు, ఈగల కొండలరావు, నంబారు గోపి, మోహన్ పాల్గొన్నారు.

నిత్యాన్న ప్రసాద పథకానికి రూ. 2 లక్షల విరాళం

సింహాచలం, జూలై 13 : వరాహలక్ష్మీనృసింహస్వామి నిత్యాన్న ప్రసాద పథకానికి నగరానికి చెందిన ఇద్దరు దాతలు రూ. 2 లక్షలు విరాళంగా సమర్పించారు. బి. శ్రీనివాసరెడ్డి రూ.1,01,116 లను, కె. అన్నయ్య రూ.1,00,016లను చెక్ రూపంలో అన్నప్రసాద విభాగం ఇన్‌చార్జి ఏఈఓకు శనివారం అందజేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పద్మనాభం (రూరల్), జూలై 13 : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని భీమిలి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి పెద ఎర్రినాయుడు అన్నారు. శనివారం ఆయన చెరువు గట్టుపై యువకులతో కలిసి మొక్కలు నాటారు.

